ప్రజాశక్తి
శుక్రవారం 19 జనవరి 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

కూడళ్లలో పొంచి ఉన్న ప్రమాదం

- నిబంధనలకు విరుద్ధంగా జంబో హోర్డింగులు
- ప్రజల రక్షణను గాలికి వదిలివేసిన గుంటూరు కార్పొరేషన్
- యాడ్స్ రూపంలో లక్షలు వసూలు చేస్తున్న సబ్ లీజుదారుడు
- అధికారపార్టీ నేతల అండతో పన్నులు చెల్లించనివైనం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరులో జనసమర్ధమైన ప్రాంతాల్లో, కూడలి ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన జెంబో హోర్డింగ్స్ వల్ల ప్రమాదం పొంచి ఉంది. హోర్డింగ్స్ నిర్వాహకుల నుంచి అధికార పార్టీ నాయకులకు రూ.లక్షల్లో ముడుపులు అందడం వల్ల నిబంధనలకు విరుద్ధంగా వీటిని ఏర్పాటు చేశారు. ప్రజల రక్షణకు ప్రాధాన్యమివ్వకుండా యాడ్స్ రూపంలో సంబంధిత ఏజెన్సీల నుంచి మామూళ్లు దండుకున్న నేతలు వారు చెల్లించాల్సిన పన్నుల గురించి మాత్రం పట్టించుకోవడం లేదు.

గుంటూరులోని 24 కూడలి ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు. ఒక్కొక్క హోర్డింగ్‌పై ఫెక్సీ యాడ్ ఏర్పాటు చేసుకుంటే సంబంధిత ఏజెన్సీకి రూ.లక్షల్లో చెల్లించాల్సి వస్తోంది. కార్పొరేషన్ హోర్డింగ్స్ ఏర్పాటు చేసి యాడ్స్ రూపంలో రుసుము వసూలు చేయరాదని హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని, దాదాపు ఐదేళ్లుగా కార్పొరేషన్ ఆదాయానికి గండి గొడ్తున్న అధికారులు వీటికి మాత్రం అడ్డగోలుగా అనుమతిచ్చారు. ప్రభు యాడ్స్‌కు జంబో హోర్డింగ్‌లకు అనుమతివ్వగా ప్రస్తుతం ఆర్ట్స్ అండ్ అర్ట్స్ సంస్థ వారు సబ్ లీజుకు తీసుకున్నారు. ఈ హోర్డింగ్స్‌కు సంబంధించి కార్పొరేషన్‌కు దాదాపు రూ.రెండు కోట్ల వరకు బకాయిలున్నాయి. జిఎస్‌టి రూ.80 లక్షలు, వృత్తి పన్నురూ.30 లక్షలు, హోర్డింగ్‌ల ఫీజు రూ.90 లక్షలు బాకీ ఉన్నా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. టెండరు కైవసం చేసుకున్న ఏజెన్సీ నుంచి లీజు మార్పిడి చేయడంలో అధికార పార్టీ నాయకులు కీలక భూమిక పోషించారు. కార్పొరేషన్‌కు బకాయిలు చెల్లింపులపై తమది బాధ్యత కాదంటే తమది కాదని రెండు ఏజెన్సీలు ఒకరిపై మరొకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నాయి. సబ్‌లీజుకు తీసుకున్న వ్యక్తి సీనియర్ ఎమ్మెల్సీకి బంధువు కావడం వల్ల అధికారులు మిన్నకుండిపోతున్నారు.

ట్రాఫిక్ ప్రధాన కూడలి ప్రాంతాల్లో హోర్డింగ్‌లు ఉండకూడదని కేంద్ర ▶ 2లో

మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

బకాయిల కోసం నేటి నుండి నిరసనలు

ప్రజాశక్తి-గుంటూరు

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు

ప్రభుత్వం ఎంత నిర్బంధం ప్రయోగించినా హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. గురువారం స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు బి.ఆదిలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఉపాధ్యాయులు, ఉద్యోగులకు రావాల్సిన బకాయిల కోసం నేడు తాలూకా కేంద్రాల్లో, 24న జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు జనవరి 31 నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకూ జిల్లా కేంద్రాల్లో రిలే దీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ పోరాటం ఫలితంగా పిఎఫ్ బకాయిలు చెల్లించారని, మిగిలిన బకాయిలు తక్షణమే చెల్లించాలన్నారు. 12వ పిఆర్‌సి అమలులోపు 30 శాతం ఐఆర్ ప్రకటించి అమలు చేయాలని కోరారు. ప్రజాస్వామ్యంలో హక్కుల కోసం ప్రశ్నించే అవకాశం కూడా లేకుండా ప్రభుత్వం సంఘాలపై నిర్బంధం ప్రయోగించటం సరికాదన్నారు. సమావేశాలు, సదస్సులకు కూడా ప్రభుత్వం అనుమతివ్వకపోవటం, యాక్ట్ 30 అమలులో ఉందని నిరాకరించటం ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు. ఉద్యోగులు, ▶ 2లో

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని సిడిపిఓ కార్యాలయం వద్దకు లేఖలతో తరలివచ్చిన అంగన్వాడీలు

4,5 లో

గుంటూరు జిల్లా దుగ్గిరాలలో ఇళ్ల వెంట తిరిగి సంతకాలు సేకరిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, యూనియన్, ప్రజాసంఘాల నాయకులు

అంగన్వాడీల రివర్స్ నోటీసులు

సిడిపిఓ కార్యాలయాల్లో సామూహికంగా వ్యక్తిగత లేఖలు అందజేత - ప్రజల నుండి మద్దతుగా సంతకాల సేకరణ

లోకేష్‌ను కలిసిన శ్రీకృష్ణదేవరాయలు

22న చంద్రబాబు సమక్షంలో టిడిపిలోచేరిక?

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు వైసిపికి త్వరలో గుడ్‌బై చెప్పనున్నట్టు తెలిసింది. గురువారం సాయంత్రం ఆయన ఉండవల్లిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిశారు. ఈనెల 22న అధికారికంగా చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరనున్నట్లు సమాచారం. శ్రీకృష్ణదేవరాయలను గుంటూరు లోక్‌సభకు పోటీ చేయాలని వైసిపి అధిష్టానం కోరగా ఆయన అందుకు నిరాకరించారు. పోటీ చేస్తే నరసరావుపేట నుంచి చేస్తానని, లేదంటే తప్పుకుంటానని అధిష్టానానికి స్పష్టం చేశారు. ఆ తర్వాత వైసిపి ఎమ్మెల్యేలు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు సిఎం జగన్‌ను కలిసి కృష్ణదేవరాయలను నర్సరావుపేటలో కొనసాగించాలని కోరారు. అయినా సానుకూలత ▶ 2లో

5.52 లక్షల బయో ఉత్పత్తుల స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

అనుమతుల్లేకుండా పురుగు మందులు బయో స్టిమ్యులెంట్స్ వివిధ పార్శిల్ కంపెనీల వాహనాల ద్వారా గుంటూరుకు తెప్పించి రవాణ చేస్తుండగా రూ.5.52 లక్షల సరుకును విజిలెన్సు అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ఎఎన్ఎల్ పార్శిల్ ద్వారా సింజెంటా ఇండియా ▶ 2లో

వందేళ్లుగా సాగు.. పట్టాలివ్వండి..

ఎస్సీలు సాగు చేస్తున్న లంక భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ భూముల విభాగం జాయింట్ సెక్రెటరీని కలిసిన రైతు, కౌలురైతు సంఘాలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గంలోని లంక గ్రామాలైన కుంచనపల్లి, ప్రాతూరు, గుండిమెడ, నూతక్కి, రామచంద్రపురం గ్రామాల్లోని లంక పొలాల రైతుల సమస్యలను పరిష్కరించాలని రైతు, కౌలురైతు సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు ప్రాతూరు, కుంచనపల్లి గ్రామ టెనెంట్స్ కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యులతో కలిసి మంగళగిరిలోని ఎపిఐఐసిసి ▶ 2లో

అధికారులకు సమస్యలను వివరిస్తున్న నాయకులు

21న లెనిన్ శత వర్ధంతి సభలు : సిపిఎం

ప్రజాశక్తి-గుంటూరు

శ్రామిక వర్గ విప్లవ నేత 20వ శతాబ్దపు మార్క్సిస్టు మేధావి, సోవియట్ విప్లవ రథసారథి వి.ఐ.లెనిన్ శత వర్ధంతి సభలను ఈనెల 21న జిల్లాలో విస్తృతంగా జరపాలని, అన్ని మండల కేంద్రాలు ముఖ్యమైన శాఖల పరిధిలో సభలు జరిపి, నివాళులర్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన జారీ చేశారు. శత వర్ధంతి కార్యక్రమాలు ఏడాదిపాటు జరుగుతాయని, లెనిన్ రచించిన సాహిత్యాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని పేర్కొన్నారు. మార్క్సిజాన్ని కాల పరిస్థితులకు అన్వయించి సోవియట్ యూనియన్‌లో విప్లవం జయప్రదం కావడానికి లెనిన్ మార్గదర్శకత్వం ఉపయోగపడిందని, మార్క్సిజం పిడి సూత్రం కాదని, ఆచరణకు మార్గదర్శి అని లెనిన్ నిరూపించారని తెలిపారు. నేడు దేశంలో కుల, మత, ప్రాంతీయ తత్వాలు చెలరేగుతున్న నేపథ్యంలో వాటిని తిప్పికొట్టడానికి, ఉద్యమించడానికి లెనిన్ రచనలను అధ్యయనం చేయడం అవసరమని పేర్కొన్నారు.

వైద్యశాఖ కార్యాలయంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యొక్క మహా విగ్రహావిష్కరణ విజయవాడ నందు జరుగుతున్న సందర్భంలో సామాజిక సమతా సంకల్పం అనే నినాదంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక గుంటూరులోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ప్రాంగణంలో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి ప్రారంభించినారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. విజయలక్ష్మి మాట్లాడుతూ సమాజంలోని యువతి యువకులు మంచి దక్పథంతో సమాజ శ్రేయస్సు కోరుతూ రక్త దానము చేయుట కొరకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విజయలక్ష్మీ కూడా రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో తనతో పాటు డాక్టర్ శ్రావణ బాబు, డాక్టర్ నాయక్, డాక్టర్ పి.అనూష, వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగస్తులు,ఇతర శాఖల అధికారులు వారి సిబ్బందితో పాటు స్వచ్ఛందంగా యువతీ యువకులు రక్త దానము చేయుటకు ముందుకు రావటం హర్షనీయం అని తెలిపారు.

జిజిహెచ్‌ను సందర్శించిన పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మెడికల్ కళాశాల పూర్వ విద్యార్థులు గురువారం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించారు. నిర్మాణంలో ఉన్న మాతా శిశుసంరక్షణ కేంద్రాన్ని వారు పరిశీలించారు. ఆస్పత్రిలో జరుగుతున్ననిర్మాణాలను సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ వారికి వివరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు రూ.4 కోట్లు విరాళం ఇచ్చారు. 1964 బ్యాచ్ కు చెందిన దాదాపు 32 మందిఆసుపత్రి ని సందర్శించడం మీ కంటే జూనియర్ అయిన నాకు సంతోషం కలిగిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ కొత్తమాసు సాంబశివరావు, డాక్టర్ నాయడమ్మ, డాక్టర్ బాబు, డాక్టర్ ఉమామహేశ్వరావు, డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ బాలభాష్కర రావు పాల్గొన్నారు.

హామీల అమలులో వైసిపి విఫలం : టిడిపి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రారంభించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పాదయాత్ర గురువారం పున్ణ ప్రారంభమైంది. నందివెలుగులో మొదలైన పాదయాత్ర మీదుగా వరకు సాగింది. ఇంటింటా తిరుగుతూ టిడిపి-జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలో అంశాలను వివరించారు. 27 వేల 500 వందలు మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేసినట్టు ఉదరకొడుతున్న ప్రభుత్వం ప్రస్తుతానికి ఎన్ని ఇల్లు నిర్మించిందని ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్ల నిర్మాణంలో కూడా పేదవారికి చేరకుండా అడ్డుపుల్లవేశారని అన్నారు. నిత్యావసర ధరలను పెంచి పేదోడి నడ్డి విరిచారన్నారు. టిడిపి - జనసేన పొత్తులో ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను నెరవేరుస్తామన్నారు.

అంగన్వాడీలకు డ్వాక్రాలు మద్దతుగా నిలవాలి : ఐద్వా

ప్రజాశక్తి-తాడేపల్లి

తమ సమస్యల పరిష్కారానికి నిరవధిక నిరాహార దీక్షలు చేపట్టిన అంగన్వాడీల పోరాటానికి డ్వాక్రా మహిళలు సంఘీభావం తెలిపి, మద్దతుగా నిలవాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి కోరారు. తాడేపల్లి సుందరయ్య నగర్‌లోని మానికొండ సూర్యవతి ఎస్-ఎల్ఎఫ్ డ్వాక్రా మహిళల సమావేశం గురువారం లీలాసుందరయ్య కళావేదిక వద్ద జరిగింది. సమావేశంలో రమాదేవి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఐద్వా నిర్వహించిన సర్వేలో వెలుగు చూసిన డ్వాక్రా మహిళల సమస్యలను వివరించారు. ఆ సమస్యలపై సంతకాలు సేకరించి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు. గతంలో జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న పోరాటానికి విశాల మద్దతు కూడగట్టాలని కోరారు. సమావేశానికి స్థానిక మహిళా సంఘం కార్యదర్శి జ్యోతి అధ్యక్షత వహించఎఇవ ఐద్వా పట్టణ కార్యదర్శి పి.గిరిజ, పలు డ్వాక్రా గ్రూపుల మహిళలు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల జరిగిన సంక్రాంతి ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

బహుమతులు అందజేస్తున్న రమాదేవి

ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం : లోకేష్

తటస్థులైన ప్రముఖులతో భేటీ

ప్రజాశక్తి - మంగళగిరి

అన్ని అవకాశాలున్నా తాగునీటి సౌకర్యమైనా లేని మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, ఇందుకోసం అన్నివర్గాలు కలసి రావాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కోరారు. మంగళగిరి పరిధిలోని తటస్త ప్రముఖులతో ఆయన వరుస భేటీలు కొనసాగుతున్నాయి. గురువారం మంగళగిరికి చెందిన ప్రముఖులు పొట్టి గిరిజ, ప్రగడ రాజశేఖర్, తెంపల్లి రాఘవేంద్రరావుల ఇళ్లకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తొలుత మంగళగిరి 32వ వార్డులో నివాసముంటున్న వైద్యదంపతులు డాక్టర్ పొట్టి గిరిజ, డాక్టర్ పొట్టి ఆదినారాయణ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలుసుకున్నారు. ఆదినారాయణ సోదరులు కిరాణా మర్చంట్స్‌గా స్థిరపడ్డారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యలను లోకేష్ అడిగారు. వైద్యులుగా నిత్యం వందలాది మందికి సేవలందిస్తున్న గిరిజ, ఆదినారాయణలను అభినందించి, రానున్న రోజుల్లో నియోజకవర్గంలో వైద్యసేవలు విస్తృతం చేసేందుకు సహకారం తీసుకుంటామని చెప్పారు. 14వ వార్డుకు చెందిన ప్రగడ రాజశేఖర్‌ను వారి ఇంటివద్దకు వెళ్లి కలుసుకున్నారు. రాజశేఖర్ తాత ప్రగడ బాలనాగు సికె

ఎడ్యుకేషనల్ గ్రూప్‌ను ఏర్పాటుచేసి విద్యాదాతగా పేరొందారు. రాజశేఖర్ కుటుంబం మంగళగిరిలో అతిపెద్ద యార్న్ ఎగుమతిదారుగా చేనేత వ్యాపార రంగంలో ఉన్నారు. ఈ సందర్భంగా చేనేతలు, విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను రాజశేఖర్ వివరించగా లోకేష్ స్పందిస్తూ తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక తొలి ప్రాధాన్యత చేనేత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమేనని చెప్పారు. మార్కండేయ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శిగా, ఆంధ్రప్రదేశ్ జూనియర్ కాలేజి మేనేజ్ మెంట్స్ అసోసియేషన్ కార్యదర్శిగా రాజశేఖర్ అందిస్తున్న సేవలను కొనియాడారు. 25వ వార్డుకు చెందిన తెంపల్లి రాఘవేంద్రరావును ఆయన నివాసంలో లోకేష్ కలుసుకున్నారు. రాఘవేంద్రరావు విజయవాడలో టివిఎల్ ఎలక్ట్రికల్ కంపెనీ అధినేతగా, దేశవ్యాప్తంగా వివిధ కంపెనీలకు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్‌గా వ్యవహరిస్తున్నారు.

'మంగళగిరి సీటు బీసీలకే ఇవ్వాలి'

ప్రజాశక్తి - మంగళగిరి : ప్రధాన పార్టీలన్నీ మంగళగిరి అసెంబ్లీ సీటు బీసీలకే కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి మంగళగిరిలో జరిగిన బీసీ సంకల్ప సభలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సభకు బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.క్రాంతి కుమార్ వహించారు. నాయకులు మాట్లాడుతూ మంగళగిరి సీట్ అంటేనే బీసీలు అని అన్నారు. 56 కార్పొరేషన్లకు వెంటనే నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. స్వర్ణకార కార్పొరేషన్ తక్షణమే ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి పార్లమెంట్ పరిధిలో మూడు అసెంబ్లీ స్థానాలను ప్రధాన పార్టీలన్నీ బీసీలకు కేటాయించాలని అన్నారు. రాబోయేది బీసీల ప్రభుత్వమేనని అన్నారు. మంగళగిరి అసెంబ్లీ నుండి బీసీ సంక్షేమ సంఘం పారేపల్లి మహేష్ పోటీ చేస్తారని ఆయన గెలుపు బాధ్యత బీసీలపై ఉందని అన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కె.శంకర్రావు, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్, నాయకులు ఎ.నాగమల్లేశ్వరరావు, కె.హనుమంతరావు, కె.స్వాతి, యు.శ్రీనివాసరావు, టి.కిరణ్, ఎ.శివాజీ పాల్గొన్నారు.

ప్రాతూరులో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : అత్యవసర విద్యుత్తు లైన్లు మరమ్మత్తుల నిమిత్తం ప్రాతూరులో శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అక్కల సత్యనారాయణ గురువారం తెలిపారు.

కూడళ్లలో పొంచి ఉన్న ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఉపరితల రవాణాశాఖ, ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు ఉన్నా అధికారులు హోర్డింగ్‌లకు అనుమతి ఇచ్చారు. హోర్డింగ్‌లతో పాటు సిసి కెమెరాలు, సిగ్నల్‌లైట్లు ఏర్పాటు చేస్తామని ట్రాఫిక్ పోలీసు అధికారులను నమ్మించారు. కేవలం ఆరుచోట్ల మాత్రమే సిగ్నల్ లైట్లు పనిచేస్తున్నాయి. జంబో హోర్డింగ్‌లు లేనప్పుడు కూడా ఈ ప్రాంతాల్లో సిగ్నల్ లైట్లు ఉన్నాయి. అప్పట్లో ట్రాఫిక్ పోలీసులు సిగ్నల్ లైట్లకు సోలార్ విద్యుత్ వినియోగించే వారు. ఇప్పుడు హోర్డింగ్ సబ్ లీజుదారుడు కార్పొరేషన్ విద్యుత్‌ను యథేచ్ఛగా వినియోగిస్తున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదని ఇటీవల కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు అచ్చాల వెంకటరెడ్డి, రోషన్, ఈచంపాటి ఆచారి ధ్వజమెత్తారు. అయినా అధికారులు ఈ అంశం తమ పరిధిలోనిది కాదని, ట్రాఫిక్ అధికారులు చూసుకుంటారని దాటవేశారు. నిబంధనలకు విరుద్ధంగా జంబో హోర్డింగ్‌లు ఉన్నాయని, గాలులకు ప్రజలపైపడి ప్రజలు చనిపోతే కార్పొరేషన్ ఎక్స్‌గ్రేషియా చెల్లించాల్సి వస్తుందని వైసిపి, టిడిపి కార్పొరేటర్లు నిలదీసినా కమిషనర్, మేయర్ మౌనంగానే ఉన్నారు.

బకాయిల కోసం నేటి నుండి నిరసనలు

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధ్యాయులు వారికి రావాల్సిన హక్కుల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నా అనుమతి ఇవ్వట్లేదన్నారు. అధికారంలోకి వస్తే వారంలో సిపిఎస్ రద్దు చేస్తామని వాగ్దానం చేసి, నాలుగున్నరేళ్లుగా నాన్చి ఇప్పుడు జిపిఎస్ తెచ్చారని, సిపిఎస్‌కు జిపిఎస్‌కు తేడా లేదని విమర్శించారు. ఓట్ ఫర్ ఓపిఎస్ పేరుతో అన్ని రాజకీయ పార్టీలతో సదస్సు నిర్వహిస్తామని చెప్పారు.

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యకు జీవో 117 ప్రమాదకరంగా పరిణమించిందన్నారు. 3, 4, 5 తరగతుల్ని హైస్కూల్స్‌లో విలీనం చేయటం ద్వారా ఏం సాధించారో చెప్పాలన్నారు. పాఠశాలల మూతపడ్డాయిన, ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య పెరిగిందని, ముఖ్యంగా విద్యార్థుల డ్రాపౌట్స్ పెరిగాయని తెలిపారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క డిఎస్సీ కూడా ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో దాదాపు 20వేల ఫోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీకి తక్షణమే డిఎస్‌సి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సహాధ్యక్షులు ఎ.ఎన్.కుసుమకుమారి మాట్లాడుతూ పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్ మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి జనవరి 25న రాష్ట్ర కేంద్రంలో ధర్నా చేపడుతున్నట్లు చెప్పారు. సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు పి.వి.శ్రీనివాస్, సహాధ్యక్షులు ఎఎల్.శివపార్వతి, కోశాధికారి ఎమ్‌డి.గయాసుద్దౌలా, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్.ఆదినారాయణ, కె.సాంబశివరావు, జి.వెంకటేశ్వరరావు, ఎం.గోవిందయ్య, టి.ఆంజనేయులు, యు.రాజశేఖర్, జి.వి.ధనలక్ష్మి, కె.ధర్నాద్, ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వందేళ్లుగా సాగు.. పట్టాలివ్వండి..

(మొదటి పేజీ తరువాయి)

భవనంలోని రాష్ట్ర ప్రభుత్వ భూముల విభాగం జాయింట్ సెక్రెటరీ ఎం.ప్రభాకర్‌రెడ్డికి గురువారం వినతిపత్రం ఇచ్చారు. 1923 అక్టోబర్ నుండి సొసైటీగా ఏర్పడిన ఎస్సీలకు అప్పటి ప్రభుత్వం ప్రాతూరు గ్రామంలోని 406 సర్వే నంబర్‌లో ఉన్న భూమిని మంజూరు చేసిందని, అప్పటి నుండి ఆ భూమినే నమ్ముకుని వారంతా తరతరాలుగా జీవనం సాగిస్తున్నారని చెప్పారు. అయితే ఈ భూములకు సంబంధించి సాగుదార్లకు పట్టాలు లేని కారణంగా ప్రభుత్వం నుండి అందాల్సిన సాయం, ఇతర రాయితీలు దక్కడం లేదని, వారికి వెంటనే పట్టాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి.కృష్ణయ్య, కె.ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు, నాయకులు డి.వెంకటరెడ్డి, ఎ.సాంబిరెడ్డి, కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, తాడేపల్లి మండల కార్యదర్శి పి.కృష్ణ, మండల నాయకులు డి.రాజేంద్రబాబు, కెవిపిఎస్ నాయకులు ఎన్.కిషోర్‌బాబు, లంక భూముల రైతులు ఎం.జయరావు, బి.రమేష్, కె.జాన్, ఎం.దేవకరుణ, బి.రాజు పాల్గొన్నారు.

5.52 లక్షల బయో ఉత్పత్తుల స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన సిమోడిస్ పురుగు మందు 125 లీటర్లు స్వాదీనం చేసుకున్నారు. తెలంగాణలో తక్కువ ధరలకు కొనుగోలు చేసి వినుకొండకు సరఫరా చేసేందుకు సిద్ధం చేస్తుండగా రూ.3.32 లక్షల సరుకు పట్టుకుని శివకృష్ణ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు. సింధూ పార్సెల్ ఆఫీసులో రూ.2 లక్షల విలువైన 210 లీటర్ల గ్లోబస్ అనే బయో పురుగు మందులను స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో వ్యవసాయ శాఖాధికారి రమణకుమార్, ఇన్‌స్పెక్టర్ శ్రీహరిరావు, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన శ్రీకృష్ణదేవరాయలు

(మొదటి పేజీ తరువాయి)

రాకపోవడంతో వైసిపిని వీడాలని శ్రీకృష్ణదేవరాయలు నిర్ణయించుకున్నారు. గుంటూరు లోక్‌సభలో వైసిపికి సానుకూలత లేకపోవడం వల్ల ఆయన నర్సరావుపేట వైపు మొగ్గుచూపుతూ వచ్చారు. కానీ అధిష్టానం నర్సరావుపేటను బిసి లేదా వైశ్యకు ఇవ్వాలని నిర్ణయించడం వల్ల శ్రీకృష్ణదేవరాయులుకు అవకాశాలు సన్నగిల్లాయి.

పెట్రోల్ బంకులు 24 గంటలు తెరిచి ఉండాల్సిందే

హెచ్ పి పెట్రోల్ బంకును పరిశీలిస్తున్న ఆర్డీవో

ప్రజాశక్తి-ప్రత్తిపాడు: పెట్రోల్ బంకులు 24 గంటలు పనిచేయాల్సిందే అని ఆర్డీవో శ్రీకర్ అన్నారు గురువారం ప్రత్తిపాడు నియోజకవర్గ కేం ద్రంలోని పంచాయతి ఎదురుగా ఉన్న సివిల్ సప్లై హెచ్పీ పెట్రోల్ బంకును ఆయన తనిఖీ చేశారు. సేఫ్టీ కిట్స్‌ను పరిశీలించారు . తగు జాగ్రత్తలు కూడా తెలిపారు.కొందరు రాత్రిపూట పది గంటలకు వెళ్లిన పెట్రోల్ కొట్టడం లేదని ఆర్డీవో కి తెలిపారు దీంతో ఆర్డీవో స్పందిస్తూ పెట్రోల్ బంకులు 24 గంటలు పని చేయా ల్సిం దేనని లేని పక్షంలో వారిపై చర్యలు తీసుకో నున్నట్లు చెప్పారు. పెట్రోల్ బంక్ ఆవ రణలో పార్కింగ్ చేయిం చవద్దని సిబ్బందికి తెలిపారు. అనంతరం సివిల్ సప్లై గోడౌన్‌లో రేషన్ బియ్యాన్ని ,ఇతర సరుతకులను రికార్డులను పరిశీలించారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 103,408
మిర్చి ఎగుమతి	: 90,729
మిర్చి నిల్వ	: 51,101

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8,500 - 20,000
నెం.5	14,500 - 18,000
273	10,500 - 18,000
341	9,000 - 19,500
4884	13,000 - 16,500
	నాన్ ఎసి
తేజ	8,000 - 21,000
బడిగి	10,000 - 18,500
దేవనూరు డీలక్స్	10,000 - 17,000
తాలుకాయలు	5,000 - 12,500
	ఎసి
334	17,000 - 19,500
నెం.5	15,500 - 15,500
బడిగి	11,000 - 11,000
తాలుకాయలు	6,000 -10,000

రూ. 10.80 లక్షల నిషేధిత సిగరెట్లు స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బెంగుళూరునుంచి గుంటూరుకు దిగుమతి అయిన నిషేధిత సిగరెట్లును విజిలెన్సు అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత ఆరోగ్యముకు హానికరమైన సిగరెట్స్ ను దిగుమతి చేసుకొని ఏ విధమైన టాక్స్ లు చెల్లించ కుండా అమ్ముతున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారంతో, విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ అధికారులు స్థానిక పాత గుంటూరు పోలీసు అధికారులతో కలసి గుంటూరు లోని సీతారామ నగర్ 3 వ లైన్ లో వున్న రాజేష్ ట్రాన్స్ పోర్ట్ పార్సిల్ ఆఫీసును తనిఖీ చేశారు. ట్రాన్స్ పోర్ట్ పార్సిల్ ఆఫీసు ఎల్.ఆర్. కాపీలను తనిఖీ చేయగా బెంగళూరు నుండి గుంటూరు కు 21,600 'గోల్డ్ స్టాగ్" సిగరేట్స్ ప్యాకెట్స్ విలువ రూ. 10,80,000 కలవి నరసరావుపేటకు చెందిన మహేశ్ బాబు, తెనాలికి చెందిన సాయిరాం తెప్పించి నట్లు, పై స్టాక్ కుఏ విధమైన పన్నులు చెల్లించలేదని గుర్తించారు.

పాకెట్స్ పై "ఆరోగ్యము కు సంబంధించిన హెచ్చరికలు, తయారు తేది, తయరు దారు చిరునామా" మెదలగు వివరములు లేవని అధికారులు తెలిపారు. నిందితతులపై పాత గుంటూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విజిలెన్సు విభాగం సిఐలు శ్రీహరిరావు, ఎస్.శ్రీనివాసులు రెడ్డి, స్థానిక పోలీసు అధికారులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ షాపులో చోరీ

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

మంగళగిరి -తాడేపల్లి కార్పొరేషన్ పరిధి కాజ లోని ఓ సెల్ ఫోన్ షాప్ లో చోరీ జరిగింది. సేకరించిన వివరాల మేరకు...కాజ కు చెందిన చల్లా వేణుగోపాల్ రెడ్డి సాత్విక్ మొబైల్స్ షాప్ ను నిర్వహించుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని దుండగుడు షట్టర్ తాళాలు పగులగొట్టి మొబైల్స్ షాప్ లోకి చొరబడ్డాడు. సుమారు రూ.50వేల విలువైన సెల్ ఫోన్లు, ఇయర్ ఫోన్స్ ను దోచుకుని పారిపోయారు. ప్రతి రోజు మాదిరి గురువారం ఉదయం మొబైల్స్ షాప్ తెరిచేందుకు వచ్చిన యజమాని వేణు గోపాల్ రెడ్డి షాప్ షట్టర్ కు వేసి ఉన్న తాళాలు పగులగొట్టి ఉన్నాయి. దీంతో చోరీ జరిగిందని భావించి మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితుడు తెలిపాడు.

యువకుడిపై దాడి

ప్రజాశక్తి-తాడేపల్లి: తాడేపల్లి పట్టణంలోని మహానాడులో ఓ యువ కుడిపై ఐదుగురు దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రెండు రోజుల క్రితం జరిగిన ఘటనపై స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మహానాడు 22వ లైన్‌లో అర్ధరాత్రి దాడి జరిగింది. మద్యం తాగిన యువకులు మాటామాటా పెరిగి ఓ యువకుడిపై మద్యం బాటిల్‌తో గాయపరిచారు. బాధితుడికి 22 కుట్లు వేసి వైద్యం అందిసున్నట్లు వైద్యులు తెలిపారు. బాధితుడు తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దుప్పట్లు పంపిణి

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి దేవస్థానం సెంటర్లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో స్థానిక మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, తెలుగు మహిళా నాయకురాలు మన్నెం అనిత ఆధ్వర్యంలో యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కళామతల్లి ముద్దుబిడ్డ ఎన్టీరామారావు అని , తెలుగు వారి గుండెల్లో చిర స్థాయిగా నిలిచి పోయారన్నారు. రాజకీయంగా ఎన్నో విప్లవాత్మమైన కార్యక్రమాలు చేపట్టిన మహా నాయకుడు అని కొని యాడారు. ప్రతి ఒక్కరూ ఎన్టీఆర్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

ఒరిజినల్ వీలునామా పత్రం కనిపించుటలేదు

పల్నాడుజిల్లా, చిలకలూరిపేట మండలం, తాతపూడి గ్రామస్తురాలు శ్రీమతి సోమేపల్లి శ్రీలక్ష్మి భర్త శ్రీనివాసరావు అనే నాకు సంబంధించిన యడ్లపాడు మండలం, జాలాది గ్రామ కాపురస్తుడు మా తండ్రిగారైన కీ॥శే॥ లావు నరసింహారావు వ్రాయించి ఇచ్చిన రిజిష్టరు వీలునామా పత్రం కనిపించుటలేదు. ఎంత వెదికినా దొరకలేదు. తాతపూడి వయా యడ్లపాడు నుండి జాలాది వెళుచుండగా చేతి బ్యాగు పోయినది. ఎంతవెదికినా దొరకలేదు.దొరికిన వారు క్రింది అడ్రస్‌లో తెలుపగలరు. తగిన పారితోషికం ఇవ్వగలము.

ఇట్లు
సోమేపల్లి శ్రీలక్ష్మి, భర్త శ్రీనివాసరావు,
తాతపూడి, చిలకలూరిపేట మండలం
సెల్ : 99488 52524

బహిరంగ ప్రకటన

ప్రధానమంత్రి వర్యుల కార్యాలయం నుండి జస్టిస్ నిమిత్తం, సత్వర న్యాయ నిమిత్తం, వాస్తవికత నిమిత్తం తరిగొండ సత్య, న్యాయ పీఠికపై ఫిర్యాదిని, ప్రతివాదులను విచారణార్థం సత్య ప్రమాణ రుసుము చెల్లించబడి/పంపబడి విజయవాడ ఎ.సి.బి కోర్టు, ఫ్యామిలీ కోర్టు పరిధిని పెంచి ఎ.పి. చిత్తూరు జిల్లా, తరిగొండ సత్య న్యాయ పీఠికపై విచారణ జరిపించమన్ననూ/జరపమన్ననూ ఎ.పి.హైకోర్టు రిజిస్ట్రీ నుండి స్పందన లేనందున, మరియొక పర్యాయం విన్నవించడమైనది.

గుంటూరు, (పాలడుగు వెంకటేశ్వరరావు)
ది.**18-01-2024** సెల్ నెం.**98499 33404**

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో..
HMOP 164/2022

బిట్వీన్:-
నాశన చిన్న కొండయ్య @ కొండయ్య ...పిటిషనర్
V/S
నాశన నాగవేణి ... రెస్పాండెంట్
To,
నాశన నాగవేణి w/o నాశన చిన్న కొండయ్య @ కొండయ్య C/o తన్నీరు అరుణ, R/o D.No 34-62, 10వ లైన్, పండరీపురం, చిలకలూరిపేట పట్టణం మరియు మండలం పల్నాడు జిల్లా.

ఇందలి పిటిషనర్ మీపై విడాకులు కోరుతూ పిటిషన్ దాఖలు చేయగా మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ కావాలని తీసుకొనక నన్ను నష్టపరచు ఉద్దేశంతో కాలయాపన చేయుచున్నందున చివరిసారిగా మీకు ఈ పేపర్ ప్రకటన ద్వారా ది. 02-02-2024 కు వాయిదా వేసినారు. కావున సదరు వాయిదా రోజున మీరు స్వయంగా గాని అడ్వకేట్ ద్వారా కానీ హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్ష మందు తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ ది. 02-02-2024.

ఇట్లు
మేదరమెట్ల నాగేశ్వరరావు,
పిటిషన్ తరపు అడ్వకేట్,
నరసరావుపేట.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT : BAPATLA.
IA No : 1051/2022
IN
O.S. No. 145/2011

Between:
Shaik Shabana Buran ....Petitioner.
And
1. Shaik Buran Saheb(Died).
2. Shaik Raziya Sultana
3. Shaik Muntaz Begum
4. Pathan Noorjahan
5. Shaik Rahim Basha ....Respondents
(Respondents 2 to 5 are proposed parties)

To
3) Shaik Muntaz Begum, wife of late Khaleel Ahmad. resident of Door No. 15-8-8, Islampet, Near SPP Road, Ponnur, Guntur District, Ponnur JCJC;
5) Shaik Raheem Basha, son of late Shaik Buran Saheb, Resident of Door No. 22-2-49, Itikampadu, Ponnur mandal, Guntur District, Ponnur JCJC

ఈ నెంబరు దావాలో Sole Defendant అయిన షేక్ బురాన్ సాహెబ్ గారు ది. 28-08-2022 వ తేదీన మరణించి యున్నారు. వారి తాలూకు వారసులను దావాలో పార్టీలుగా చేర్చమని Order 22, Rule 4 and Section 151 CPC and Rule 26 of C.R.P.C క్రింద I.A. No. 1051/2022 క్రింద పిటీషను దాఖలు చేసుకొని యున్నారు. రెస్పోండెంట్స్ 2 to 5 లకు నోటీసు నిమిత్తం ది. 05-02-2024 వ తేదీకి వాయిదా వేసి యున్నారు. మీరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా కానీ, లేదా ప్లీడరు గారి ద్వారాకాని కోర్టుకు హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మిమ్ములను exparty చేసి పరోక్షముగా తీర్మానించ బడును.

వాయిదా తేది : 05-02-2024.

పిటీషనరు తరపు అడ్వకేటు,
D. BHASKAR RAO,
ADVOCATE, BAPATLA.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT : BAPATLA.
I.A. No. 1051/2022
IN
O.S.No.145/2011.

Between:
Shaik Shabana Buran .....Petitioner
And
1. Shaik Buran Saheb (Died).
2. Shaik Raziya Sultana.
3. Shaik Muntaz Begum.
4. Pathan Noorjahan.
5. Shaik Rahim Basha.....Respondents
(Respondents 2 to 5 are proposed parties)

To
2) Shaik Raziya Sulthana, wife of Gaffar, resident of Door No. 31 FF3, Rajeev Gruhakalpa, Near Nallapadu Police Station Line, Adavi Takkellapadu, Guntur, Guntur District, Guntur J CJ C.

ఈ నెంబరు దావాలో Sole Defendant అయిన షేక్ బురాన్ సాహెబ్ గారు ది. 28-08-2022 వ తేదీన మరణించి యున్నారు. వారి తాలూకు వారసులను దావాలో పార్టీలుగా చేర్చమని Order 22. Rule 4 and Section 151 CPC and Rule 26 of C.R.P.C క్రింద I.A. No.1051/2022 క్రింద పిటీషను దాఖలు చేసుకొని యున్నారు. రెస్పోండెంట్స్ 2 to 5 లకు నోటీసు నిమిత్తం ది. 05-02-2024 వ తేదీకి వాయిదా వేసి యున్నారు. మీరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా కానీ, లేదా ప్లీడరు గారి ద్వారాకాని కోర్టుకు హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మిమ్ములను exparty చేసి పరోక్షముగా తీర్మానించ బడును.

వాయిదా తేది : 05-02-2024.

పిటీషనరు తరపు అడ్వకేటు,
D. BHASKAR RAO,
ADVOCATE, BAPATLA.

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. 541/2023

బిట్వీన్
Bollimuntha Amareswara Rao ... వాది
ఎదిరి
Bollimuntha Venkateswarlu ... ప్రతివాది
To,
Bollimuntha Venkateswarlu,
S/o Late Nagaiah, Kakarlamudi Village,
Vemuru Mandal, Bapatla District.

పై కోర్టులో వాది మీపై ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తం దావా దాఖలు చేసియున్నందున మీ హాజరు కొరకు ది. 13-02-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది : 13-02-2024

శ్రీ చందు వెంకటేశ్వరరావు,
వాది తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 94408 52446

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. 1208/2023 ఇన్ ఓ.యస్. 541/2023

బిట్వీన్
Bollimuntha Amareswara Rao
... పిటీషనర్/వాది
ఎదిరి
Bollimuntha Venkateswarlu
... రెస్పాండెంట్/ ప్రతివాది
To,
Bollimuntha Venkateswarlu, S/o Late Nagaiah, Kakarlamudi Village, Vemuru Mandal, Bapatla District.

పై కోర్టులో పిటీషనర్ మీ యొక్క పిటిషను షెడ్యూలు దాఖలా ఆస్తులను జప్తు చేయమని కోరుచూ పిటిషన్ దాఖలు చేసియున్నందున మీ హాజరు కొరకు ది. 13-02-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల సదరు పిటిషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది : 13-02-2024

శ్రీ చందు వెంకటేశ్వరరావు,
పిటీషనర్/వాది తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 94408 52446

అప్పీలు నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జివారి కోర్టులో
A.S.No.79/2022

బిట్వీన్
షేక్ జాఫర్ వలీ ...అప్పిలెంటు
మరియు
పాటిబండ్ల సేతుప్రతాంబ వగైరాలు ...రెస్పాండెంట్స్
To,
(1)**R-2:-** పాటిబండ్ల రాంబాబు తండ్రి చలపతిరావు,
(2)**R-3:-** పాటిబండ్ల వెంకటకృష్ణ తండ్రి చలపతిరావు,
(3)**R-4:-** పాటిబండ్ల రవీంద్ర తండ్రి చలపతి రావు,
చిరునామా: వేంకటేశ్వర అపార్టుమెంటు, 1/6 చంద్రమౌళి నగర్, గుంటూరు-7.

అనేక సార్లు అప్పీలు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేసినందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయటమైనది. 18-08-2019 తేదీ గల మంగళగిరి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో O.S.No.156/2013 రు డిక్రీ మీద అప్పిలెంటు అను వాని వల్ల అప్పీలు యిచ్చుకోబడి ఈ కోర్టు లో రిజిస్టరు చేయబడినదనినూ ఈ అప్పీలు ను విమర్శన చేసేకొరకు 02-02-2024వ తారీఖున ఈ కోర్టు వారు నిశ్చయించి వున్నారనిన్ని తెలియపర్చుటమైనది. మీరు గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని ఈ అప్పీలులో మీ నిమిత్తము ప్రవర్తించేటట్లు మీ పరోక్షమందు విమర్శన చేసి తీర్పు ఇవ్వబడును. లేనియెడల మీపరోక్షమున ఈ అప్పీలును తీర్మానించెదరు అని తెలియచేయడమైనది.

వాయిదా తేదీ: 02-02-2024 ఉదయం గ.10-30 నిమి

ఇట్లు
వుప్పెల వెంకట రెడ్డి,
యన్నం శేషు కుమారి,
అప్పిలెంటు తరుపు న్యాయవాదులు,
గుంటూరు, సెల్.నెం.9397076226.

దావా సమను
OR 5 Rule 20 r/w 1&5
మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
O.S. No. 128/2023

Between :
Daggupalli Madhu Sudhana Rao
... Plaintiff
Vs
Chunchu Sudheer Kumar .... Defendant
To :
Defendant :-
Chunchu Sudheer Kumar, S/o Ramesh, Cell No. 91007 20130, Business, Permanent residence of Door No. 2-11, Pedavadlapudi village and Post, Pedavadlapudi Mandal, Present R/o, Flat No's 104, 106, Kondapaneni Towers, Near Orange Hotel, N.H.-5, Mangalagiri Town and Post, within the Jurisdiction of Hon'ble Mangalagiri P.J.C.J. Court, Guntur Dist.

పై నెంబరు దావా నందు శ్రీ పై కోర్టువారి ద్వారా దావా సమను శ్రీ కోర్టువారి ద్వారా, రిజిష్టర్ పోస్టు ద్వారా మీకు ఎన్ని పర్యాయములు పంపిననూ మీరు స్వతహాగా తీసుకోనందున అనేక కారణములతో వాపసు పంపినందున, శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం మీకు తెలియజేయునది, పై నెంబరు దావా మీ హాజరు నిమిత్తం 2024వ సం॥ ఫిబ్రవరి నెల 05వ తేదీకు వాయిదా వున్నది. కావున మీరు పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ, వకీలు గారి ద్వారా గానీ ఉదయం 10-30 గం.లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల మనవి చేసుకొన గలరు. అట్లు లేనియెడల ఇందు విషయమై మీ పరోక్షమందు, విచారించి తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన వేయించబడినది)
వాయిదాతేది : 05-02-2024

అందె శివబాబు,
వాది తరపు న్యాయవాది,
చిలకలూరిపేట-522616

అంగన్వాడీల రివర్స్ నోటీసులు

- సిడిపిఒ కార్యాలయాల్లో లేఖలు
- నిరవధిక దీక్షకు తరలి వెళ్లాలి
- సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - వినుకొండ

ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చుకొని అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేసి సమ్మె చేస్తుంటే వైసిపి ప్రభుత్వం అంగన్వాడీ మహిళల పట్ల నియంత పోకడతో ఎస్మా ప్రయోగిస్తానని, సోకజ్ నోటీసులు ఇచ్చి ఉద్యోగాల్లో నుంచి తొలగిస్తానని బెదిరించడం అత్యంత హేయమైన చర్యని సిఐటియు పల్నాడు జిల్లా నాయకులు గుంటూరు విజయ్ కుమార్, ఏపూరి గోపాలరావు, పల్నాడు జిల్లా ఎఐటియుసి కార్యదర్శి మారుతి వరప్రసాద్ లు ఖండించారు. పట్టణంలోని సురేష్ మహల్ రోడ్డులో జరుగుతున్న అంగన్వాడీల సమ్మె గురువారం 38వ రోజుకు చేరుకుంది. అంగన్వాడీలను అధికారులు భయపెడుతూ ఉద్యోగంలో నుంచి తొల గిస్తామని చేస్తున్న బెదిరింపులను ఏఐటియుసి సిఐటియు ఖండిస్తూ అంగన్వాడీల్లో ధైర్యం నింపేందుకు నాయకులు శిబిరాన్ని సందర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసుల్లో ఉద్యోగాలు తొలగిస్తామని పొందుపరచని అంశాన్ని అంగన్వాడీలకు తెలియజేశారు. ప్రభుత్వం ఉన్న తాధికారులతో బెదిరింపు చర్యలకు పాల్పడుతోందని, అంగన్వాడీలు భయపడాల్సిన పనిలేదని, అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి హక్కులను కాపాడడం జరుగుతుందని చెప్పారు.ముగ్గురు ఉద్యోగులను నియ మించినా అంగన్వాడి సెంటర్ నిర్వహణ సాధ్యం కాలేదని అన్నారు. సమస్యలు పరిష్క రించని పక్షంలో ఉద్యమం ద్వారా ప్రభుత్వం మెడలు వంచి అయినా హక్కులు సాధిం చుకోవాలని తెలిపారు. సమ్మె కాలంలో వేతనం కూడా ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అక్రమంగా ఇచ్చిన నోటీసులను రదు ్దచేసి మన డిమాండ్లను పరిష్కరించే అంతవరకు అంగ న్వాడీలు పట్టుదలతో పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. విజయవాడలో జరుగుతున్న నిరవధిక నిరా హార దీక్షకు మద్దతుగా వినుకొండ నియోజకవర్గం నుంచి అంగ న్వాడీలు తరలి వెళ్లాలని పిలుపు నిచ్చారు. జనవరి 20న రాస్తారోకోకు అంగన్వాడి సంఘాలు పిలుపు నిచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.హనుమంత్‌రెడ్డి, అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా లక్ష్మి ప్రసన్న, పట్టణ కార్యదర్శి ఎ.ఆంజనేయులు, జి.పద్మ, బి. శ్రీదేవి ,నిర్మల ,గాయత్రి, పి. ఉమాశంకరి ,జె. పద్మ, రంగలక్ష్మి, హరిత, రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమస్యలు పరిష్కరించాలని ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంగ న్వాడీలు పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట గాంధీ పార్క్ వద్ద ధర్నా చౌక్ లో చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. సమ్మె విరమించి విధుల్లో చేరాలని ఈ నెల 9న ప్రభుత్వం షోకాజు నోటీసులు జారీ చేసిన నేప థ్యంలో నోటీసులకు సమాధానం ఇచ్చేందుకు అంగ న్వాడీలు సమ్మె శిబిరం వద్ద నుండి పట్టణంలోని బీసీ కాలనీలోని సిడిఎఒ కార్యాలయం వరకు 3 కిలోమీటర్ల మేర భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ టియు సిడిపిఓ కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్ మాట్లాడుతూ అంగన్వాడీలు మూకుమ్మడిగా గురువారం అన్ని సిడిపిఓ కార్యా లయాల వద్దకు వెళ్లి అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన నోటీసులకు సమాధానంగా సంబంధిత అధికారులకు అంగన్వాడీలు సమాధానం ఇవ్వడం ప్రభుత్వానికి చెంప పెట్టు అని అన్నారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కెపి మెటిల్డా దేవిలు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ లీడర్లు బి.నిర్మల, డి.మాధవి, లుధియా, బివి రమణ, శోభారాణి, బి సాయి, యు పద్మ అధిక సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

క్రోసూరులో..

వినుకొండలో మాట్లాడుతున్న గుంటూరు విజయ్‌కుమార్, చిత్రంలో ఏపూరి గోపాలరావు, మారుతి వరప్రసాద్ తదితరులు

ప్రజాశక్తి-మాచర్ల

చట్టపరిధిలో జరిగే అంగన్‌వాడీల సమ్మెను రాష్ట్ర ప్రభుత్వం వారి న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయటంలో వైఫల్యం చెంది షోకాజ్ నోటీసులతో బెదిరింపులకు దిగటాన్ని ఖండిస్తున్నట్లు సిఐటియు నాయకులు బండ్ల మహేష్ అన్నారు. షోకాజ్ నోటీసులకు నిరసనగా ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం నోటీసులకు జవాబులను మూకుమ్మడిగా అందజేశారు. తాము చట్టపరిధిలోనే నిరవధిక సమ్మె చేస్తున్నట్లు ప్రకటించారు. సమ్మె శిబిరంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఉషారాణి, ఇందిర, కాకర్ల పద్మావతి, శాంతలత, కోటేశ్వరి, సుందరలీల, శారద, దుర్గ శివలక్ష్మి, రుక్మిణి, జయలక్ష్మి, శివపార్వతి, లీలావతి, వెంకటరమణ, సైదమ్మ, చిలకమ్మ, మల్లేశ్వరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నాదెండ్ల

అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి సిడిపిఒ కార్యాలయం వరకూ ప్రదర్శన చేశారు. ఐసిడిఎస్ అధి కారులు ఇటీవల జారీ చేసిన షోకాజ్ నోటీసులకు సమాధానంగా లేఖలను పట్టుకుని అంగన్వాడీలు ప్రద ర్శనలో పాల్గొన్నారు. అనంతరం సిడిపిఒ కార్యాలయం ఎదుట బైటాయించారు. దీనిపై అవసరమైతే వ్యక్తిగతంగా సమాధానం ఇచ్చుకుంటా మన్నారు. అంగన్వాడీలకు మద్ద తుగా కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ సమ్మె చేస్తున్న వారిపట్ల ప్రభుత్వ స్పందన, తీరు సరిగా లేదని అన్నారు. సమస్యలను పరిష్కరించాల్సింది పోయి బెదిరింపులకు దిగడం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో యూనియన్ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు జి.సావిత్రి, కె.రమాదేవి, నాయకులు పరిమళ, ఎ.పద్మ, సిఐటియు నాయకులు పి.వెంకటేశ్వర్లు, ఎం.విల్సన్, అంగన్వాడీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

షోకాజ్ నోటీసులపై 11 సెక్టార్ల పరిధిలోని అంగ న్వాడీలు ప్రతి స్పందిస్తూ స్థానిక తాలూకా సెంటర్ నుండి ఐసిడిఎస్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు .ఈ సందర్భంగా పల్నాడు జిల్లా అంగన్వాడీ వర్కర్స్‌హెల్పర్స్ సంఘ అధ్యక్షులు గుంటూరు మల్లేశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం ఫలప్రదం కానీ చర్చలకు పిలుస్తూ కాలయాపన చేస్తోందని, మరోవైపు అంగన్వాడీలను భయ భ్రాంతులకు గురిచేసేందుకు వారిపై ఎస్మా చట్టాన్ని తీసుకురావడంపై విమర్శలు చేశారు. అనంతరం ఐసిడి ఎస్ యుడిసి అధి కారి వీరలింగంకి వినతిపత్రం అందజేశారు. కార్య క్రమం లో సిఐటియు మండల కార్యదర్శి పి మహేష్ , డివైఎఫ్ఐ నాయకులు జడ రావుజకుమార్ , అంగన్వాడీ నాయకులు సుజాత , అహల్య , భవానిధనలక్ష్మి , చాముండేశ్వరి, దురా దేవి, పద్మావతి,శశికళ, నాగమణి, మార్తమ్మ , షేక్ మౌలాబీ ఉన్నారు .

ప్రజాశక్తి-క్రోసూరు

అంగన్వాడీలకు బెదిరింపులు మాని సమస్యను పరిష్కారం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు జి.రవిబాబు అన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో అంగన్వాడీల సమ్మె కొనసాగింది.

యుడిసికి వినతిపత్రం అందిస్తున్న అంగన్వాడీ సంఘ నాయకులు

షోకాజు నోటీసులకు సమాధానం ఇచ్చేందుకు నరసరావుపేటలోని సిడిపిఒ కార్యాలయానికి ప్రదర్శన

నాదెండ్ల సిడిపిఒ కార్యాలయం ఎదుట బైటాయించిన అంగన్వాడీలు

అమరావతిలో..

అర్జీలు అందుకుంటున్న ఏసి డిపిఓ బి.సరళ

మాచర్లలో

ప్రజాశక్తి-అమరావతి

అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సామూహికంగా వెళ్లి 75 తాళ్లూరు లో ఉన్న ఐసీడీఎస్ క్రోసూరు ప్రాజెక్టు కార్యాలయంలో ఇచ్చి రిసీవ్డ్ కాపీలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు జి.రవిబాబు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు అమరావతి మండల కార్యదర్శి బి.సూరిబాబు,నాయకులు టి హనుమంతరావు, మునుగోటి శ్రీనివాసరావు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) యూనియన్ నాయకులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-పెదకూరపాడు

షోకాజ్ నోటీసులకు సమాధానాన్ని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సామూహికంగా వెళ్లి 75 తాళ్లూరు లో ఉన్న ఐసీడీఎస్ క్రోసూరు ప్రాజెక్టు కార్యాలయంలో ఇచ్చి రిసీవ్డ్ కాపీలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ టియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు జి.రవిబాబు , సిఐటియు అమరావతి మండల కార్యదర్శి బి సూరిబాబు ,నాయకులు టి హనుమంతరావు పాల్గొన్నారు

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో రామారావు

ఆర్బీకేల్లో కందులు కొనుగోలు

ప్రజాశక్తి-ఈపూరు

ఆర్ బి కే ల ద్వారా ప్రభుత్వం మద్దతు ధరకు కందులు కొనుగోలు చేస్తుందని ఏఓఆర్ రామారావు అన్నారు. మండలంలోని బొమ్మరాజుపల్లి గ్రామంలో కంది పంట సాగుచేసిన రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం కందులు క్వింటాకు రూ.9,310.35 లు మద్దతు ధర ప్రకటించినదని కూలీ ఖర్చులు క్రింద క్వింటాకు రూ. 74.65 లు చెల్లిస్తుందని మండలంలో 621 మంది రైతులకు సంబంధించి 535 హెక్టార్ల లలో సాగుచేసిన కంది పంటను ఈ క్రాఫ్ చేసినట్లు ఏవో తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ యర్రంశెట్టి నవ్య, సహాయకురాలు సల్మా పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన యడ్లపాడు ఎస్ఐ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇటీవల జరిగిన సాధా రణ బదిలీల్లో రెంట చింతల పోలీస్ స్టేషన్ నుండి యడ్ల పాడు పోలీస్ స్టేషన్ కు బదిలీ అయి బాధ్యతలు స్వీక రించిన ఎస్.ఐ జె. శామ్యూల్ రాజీవ్ గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుషగుచ్ఛం అందజేశారు. యడ్లపాడు మండల పరిధిలో జరుగు రోడ్డు ప్రమాదాల నివారణకు కషి చేయాలని, సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ సూచించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.

కమిషనర్ తో మాట్లాడుతున్న దళిత సంఘాల నాయకులు

'అంబేద్కర్‌ను అవమానపరుస్తున్నారు'

ప్రజాశక్తి-నరసరావుపేట

స్థానిక గడియార స్తంభం వద్ద గల అంబేద్కర్ విగ్రహం ప్రజలకు కనిపించకుండా ముందు వైపు గడియార స్థంభాన్ని, వెనుక వ్యాపార ప్రకటనల హోర్డింగ్ ఏర్పాటు చేయించి అంబేద్కర్ ను అవ మానపరుస్తున్నారని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ రామ్మోహనరావుతో దళిత సంఘాల నాయకులు కలిసి మాట్లాడారు. రమేష్ కుమార్ మాట్లా డుతూ 15 రోజుల క్రితం భారీ హోర్డింగ్ ను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చినా ఫలితం లేదన్నారు. అంబేద్కర్ విగ్రహం వెనుకనున్న భారీ వ్యాపార ప్రకటనల హోర్డింగ్ స్థూపంతో సహా తొలగించకపోతే గణతంత్ర దినోత్సవం రోజున దళిత,కుల,ప్రజా,మహిళా సం ఘాలతో కలసి అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు. డీబీహెచ్ పీయస్ నాయకులు గోదా వెంకట రమణ, రాష్ట్ర మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి పరిధి పెనుమాకలో రైతు సంఘం సంతకాల సేకరణ

గుంటూరులో మద్దతుగా మాట్లాడుతున్న సిహెచ్ కుమార్

పెదనందిపాడులో తలపై కుర్చీలతో నిరసన

సంతక రూపంలో మరింత మద్దతు

38వ రోజుకు అంగన్వాడీల సమ్మె - సంతకాలతో సంఘీభావం తెలుపుతున్న జనం

తెనాలి

మేడికొండూరు

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్‌వాడీల నిరవధిక సమ్మె గురువారం 38వ రోజుకు చేరుకుంది. గుంటూరు కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.కుమార్ పాల్గొని సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమ్మె పట్ల మొండి వైఖరి విడనాడి వేతనాలు, గ్రాట్యుటీ వంటి ప్రధాన డిమాండ్లపై సానుకూలంగా స్పందించి, సమ్మె విరమణకు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా పక్షపాత ప్రభుత్వమని చెప్పుకుంటూ అంగన్‌వాడీలు నెలరోజులకుపైగా రోడ్లపైకొచ్చి పోరాడుతుంటే సమస్యలు పరిష్కరించకపోగా నిర్బంధం విధించటం సరికాదన్నారు. పెరిగిన ధరల నేపథ్యంలో అంగన్‌వాడీ టీచర్లు రూ.11500, ఆయాలకు రూ.7 వేల వేతనం ఏ విధంగా సరిపోతుందని ప్రశ్నించారు. సలహాదారులకు రూ.లక్షల వేతనాలిస్తూ స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయట్లేదని విమర్శించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)నగర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాస్, నగర అధ్యక్ష, కార్యదర్శులు చినవెంకాయమ్మ, టి.రాధ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

సమ్మె శిబిరంలో అంగన్వాడీలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జగనన్నకు మంచి బుద్ధి ప్రసాదించాలని ఏసుక్రీస్తును వేడుకుని వినూత్న నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు వి.దుర్గారావు, సుందరయ్య సేవా సమితి కన్వీనర్ గాదె సుబ్బారెడ్డి, బి.వెంకటేశ్వర్లు మద్దతుగా మాట్లాడారు. సమ్మెకు రైతు సంఘం మండల కార్యదర్శి ఎం.శ్రీనివాసరెడ్డి, డి.విజయబాబు సంఘీభావం తెలిపారు. ఎస్‌కె ఫాతిమా, తబిత, మాణిక్యం, ఎస్.కిరణ్మయి, సుజాత, నాగలక్ష్మి, లీల, నిర్మలాదేవి, అశ్విని, ప్రమీల, శ్రీదేవి పాల్గొన్నారు. పెనుమాకలో రైతు సంఘం ఆధ్వర్యంలో అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా సంతకాల సేకరించారు. సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు మాట్లాడారు. నాయకులు ఎస్‌కె పీరూసాహెబ్, టి.బక్కిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

అంబేద్కర్ సెంటర్లో సమ్మె శిబిరంలో అంగన్వాడీలు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.బాలాజీ మద్దతు తెలిపారు. యూనియన్ నాయకులు హేమలత, రుక్మిణి, ఆదిలక్ష్మి, భూలక్ష్మి, స్వర్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

అంగన్వాడీలకు మద్దతుగా ఇళ్ల వెంట తిరిగి సంతకాల సేకరణ చేపట్టారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి ఈమని అప్పారావు, జె.బాలరాజు మద్దతుగా మాట్లాడారు. అంగన్వాడీలు జయ. నాగమణి, కల్యాణి, అంజన, సుజాత, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిహెచ్ పోతురాజు, డి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక విఎస్ఆర్ అండ్ ఎన్విఆర్ కళాశాల ఎదురుగా తెనాలి విజయవాడ రహదారిపై పక్కన సమ్మె శిబిరంలో చేతులకు సంకెళ్లతో అంగన్వాడీలు నిరసన తెలిపారు. సిఐటియు, సిపిఎం నాయకులు షేక్ హుస్సేన్ వలి, కె.బాబూప్రసాద్ సంఘీభావంగా మాట్లాడారు.

మంగళగిరి

పెదకాకాని

యూనియన్ నాయకులు ఎవిఎన్ కుమారి, అనూరాధ, హసీనా బేగం, నాగమణి, శాంత, కుమారి, జానకి, రాధిక, స్వప్న, హేమలత జ్యోతి, విజయలక్ష్మి, రాధాకుమారి, నాగలక్ష్మి, లావణ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర

సమ్మె శిబిరం కొనసాగుతోంది. సంతకాల సేకరణ చేపట్టారు. యూనియన్ మండల అధ్యక్షులు నిర్మలజ్యోతి, నాయకులు వి.హిమాని, శ్రీదేవి, లలిత కుమారి, ఆదిలక్ష్మి, సువర్ణ లత, ఉష, శ్రీలక్ష్మి, కిరణ్ కుమారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్

సమ్మె శిబిరంలో సంతకాల సేకరణ చేపట్టారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.శివాజీ మాట్లాడారు. కనకవల్లి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

సమ్మె శిబిరంలో అంగన్వాడీలు తమ తలపై కుర్చీలు పెట్టుకొని నిరసన తెలిపారు. నాయకులు శివపార్వతి, శ్రీదేవి పాల్గొన్నారు. మండల కేంద్రమైన కాకుమానులో చేతులకు సంకెళ్లతో నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు కె.శ్రీనివాసరావు, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శశికళ, వాసవి మాట్లాడారు.

ప్రజాశక్తి - తాడికొండ

సమ్మె శిబిరం కొనసాగింది. నాయకులు సుబ్బాయమ్మ, విజయలక్ష్మి, కుమారి.శాంతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి- మేడికొండూరు

మండల కేంద్రమైన మేడికొండూరులో సమ్మె శిబిరం కొనసాగింది. మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు.

తాడికొండ

తాడేపల్లి

కొల్లిపర

కాకుమాను

గిరిజన ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం 2024 కేలండర్‌ను ఎడిఆర్ఎం రమావత్ శ్రీనివాస్, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ మొగిలి వెంకటేశ్వర్లు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారిని సంఘ నాయకులు శాలువా కప్పి, బొకే అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జాతీయ నాయకులు డాక్టర్ బి.లక్ష్మానాయక్, సీనియర్ నాయకులు, రిటైర్డ్ డిఎస్‌ఒ దేవరకొండ వెంకట్వేర్లు, రాష్ట్ర నాయకులు పేరం పవన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉయ్యాల శ్యామ్ వరప్రసాద్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మొగిలి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు మేడా శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ముఢావత్ కోటేశ్వరరావు నాయక్, నాయకులు కుంభా వీరయ్య, కుంభా శ్రీనివాసరావు, మేడా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఏసురత్నంతో మంత్రి రజిని భేటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం హైదరాబాద్ నుంచి గురువారం గుంటూరు చేరుకున్న ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నంను వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని పరామర్శించారు. పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. గుంటూరు పశ్చిమ నుంచి వైసిపి తరుపున పోటీ చేస్తున్నందున చంద్రగిరి దంపతుల సహాయ సహకారాలు కావాలని కోరారు. తాజా రాజకీయ పరిణామాలపై కొద్దిసేపు చర్చించారు. కార్యక్రమంలో విడదల గోపి, 25వ డివిజన్ కార్పొరేటర్ చంద్రగిరి కరుణకుమారి పాల్గొన్నారు.

నేటి నుంచి సమగ్ర కుల గణన సర్వే

ప్రజాశక్తి-తెనాలి

ప్రజల సామాజిక స్థితిగతులతో కూడిన కుల గణనను తెనాలి పట్టణంలో శుక్రవారం నుంచి ప్రారంభించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంత్‌రావు గురువారం తెలిపారు. సచివాలయం సిబ్బంది, వార్డు వాలంటీర్లు ఇంటింటికి తిరిగి ఈనెల 28 వరకు సర్వే నిర్వహిస్తారని చెప్పారు. కుల గణనపై ప్రజలు అపోహలను వీడాలని, ఇంతకు ముందు లబ్ధిదారులుగా ఉన్నవారికి ఏ పథకము రద్దు కాదని, పైగా అర్హతుండి లబ్ధి పొందని వారికి ప్రయోజనం ఉంటుందని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర వివరాలను తెలపాలని కోరారు.

భూహక్కు చట్టంపై నేడు రౌండ్ టేబుల్

ప్రజాశక్తి - తెనాలి

ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్న భూమి హక్కు చట్టం-2023పై స్థానిక చెంచుపేట ప్రజాసంఘాల కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10.30 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివసాంబిరెడ్డి గురువారం తెలిపారు. సమావేశానికి ముఖ్యవక్తగా రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య హాజరవుతారని, రైతులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు హాజరవ్వాలని కోరారు.

12వ పిఆర్‌సి అమలు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 12వ పిఆర్‌సి 2023 జులై 1 నుండి అమలు చేయటానికి చర్యలు తీసుకోవాలని, లేకుంటే 30 శాతం ఐఆర్ ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా కోరారు. గురువారం నగరంపాలెంలోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.ఐదు లక్షలు పైబడిన జిపిఎఫ్ బకాయిలు 10 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని, రెండేళ్లుగా సరెండర్ లీవ్‌లు చెల్లించలేదని, తక్షణమే చెల్లించాలని కోరారు. ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులనూ చెల్లించాలన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కరిముల్లా షాఖాదరి, ఉపాధ్యక్షులు హుస్సేన్ ఖాన్, నగర అధ్యక్షులు నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోశాధికారి భరత్ కుమార్ పాల్గొన్నారు.

'బీసీలను మోసం చేస్తున్న జగన్'

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

బీసీలను జగన్మోహన్ రెడ్డి మోసం చేస్తున్నారని సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల లో జయహో బీసీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కన్నా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ .బీసీలకు తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రత్యేక రక్షణ చట్టం కల్పించామని బీసీలకు ప్రత్యేక ఉపకులాల కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేశారని వివరించారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీ నాయకులకు సముచిత స్థానం కల్పిస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ ఈ ప్రభుత్వం తగ్గించిందని దీంతో 16 వేల మంది బీసీలకు అవకాశం లేకుండా చేశారని చెప్పారు. 8000 ఎకరాలు బీసీలకు చెందిన అసైన్మెంట్ భూములు వైసిపి ప్రభుత్వం బలవంతంగా లాక్కుందని తెలిపారు. బీసీల ఆదరణ పథకం కూడా రద్దు చేశారని ఆదరణ పథకం ద్వారా పనిముట్లు కూడా అందజేయలేని స్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని చెప్పారు . బీసీలకు ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కన్నా ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు ,గుంటూరు పశ్చిమ నియోజకవర్గ నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు గుంటుపల్లి నాగేశ్వరావు బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడిబోయిన చంద్రశేఖర్ యాదవ్ పలనాడు జిల్లా అధ్యక్షులు మొన్న రాంబాబు బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ గ పల్నాడు జిల్లా బోయ వాల్మీకి సాధికార సమితి కన్వీనర్ ముప్పన వెంకటేశ్వర్లు పల్నాడు జిల్లా బీసీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దమ్మాటి మల్లికార్జున రావు పాల్గొన్నారు.

కుట్ర పూరిత రాజకీయాలు మానుకోండి

ప్రజాశక్తి -కారంపూడి

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కారంపూడి మండలం, ఒప్పిచర్ల గ్రామంలోని సత్రం బజార్ నందు సంక్రాంత్రి పండుగ సందర్భంగా వైఎస్ఆర్ సీపీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చింపిన టీడీపీ నాయకులు పై చర్యలు తీసుకోవాలని ఒప్పిచర్ల వైసీపీ నాయకులు అన్నారు. వైసిపి నాయకులు ఇరిగిదెండ్ల. లాజర్, బండారు. రాముడు, పాలకీర్తి.నరేంద్ర మాట్లాడుతూ ఒప్పిచర్లలోని జరిగిన అభివద్ధి చూసి ఓర్వలేక టీడీపీ నాయకులు దుశ్చర్యలకు పాల్పడుతున్నారన్నారు.

గుర్తు తెలియని వ్యకి మృతి

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణం లోని ఏనుగుపాలెం రోడ్డు లోని రైల్వే ట్రాక్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి ఈ రోజు మతిచెందాడు అతను ఎరుపు టే షర్ట్. ఎరుపు కోటు ధరించించి ఉన్నాడు. మతుని వద్ద ఉన్న పేరేచర్ల నుండి వినుకొండ కు టికెట్ లభ్యం.మతుణ్ణి పోస్ట్ మర్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కి తరలింపు. మతుణ్ణి వారి కుటుంబ సభ్యులు కానీ ఎవరైనా గుర్తిస్తే వినుకొండ రైల్వే పోలీస్ లను కానీ నర్సరావుపేట రైల్వే పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్. సుబ్బారావు నీ కానీ సంప్రదిచగలరని రైల్వే పోలీస్ లు తెలిపారు.

ఎన్‌టిఆర్‌కు ఘన నివాళి

మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నారా లోకేశ్

ప్రజాశక్తి-మంగళగిరి

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 28 వ వర్ధంతి సందర్భంగా గురువారం మంగళగిరి నియోజకవర్గం టిడిపి కార్యాలయం ఎంఎస్ఎస్ భవన్ లో ఎన్టీ ఆర్ విగ్రహానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్. పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి స్వర్గీయ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గం సమన్వయకర్త నందం అబద్దయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని పలు ప్రాంతాల్లో అన్నదానం, రక్తదానం సేవా కార్య క్రమాలు నిర్వ హిం చారు. ఎంపి గల్లా జయదేవ్ కార్యా లయంలో గల్లా జయదేవ్ కార్యాలయం లో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిం చారు. టిడిపి నాయకులు తెనాలి శ్రావణ్ కుమార్, మహమ్మద్ నసీర్ అహ్మద్, కోవెలమూడి రవీంద్ర, డేగల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇంచార్జ్ నసీర్ మొహమ్మద్ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. మంగళ దాస్ నగర్, అరుంధతి నగర్, ఆర్‌టిసి కాలనీ, నెహ్రూ నగర్ ఫస్ట్ లైన్ , ప్రకాష్ నగర్, శారదా కాలనీ, భగత్ సింగ్ నగర్ సెంటర్ , లాలాపేట తూనుగుంట్ల వారి వీధి, ఆనందపేట మెయిన్ రోడ్, పాత గుంటూరు యాదవుల గాంధీ బొమ్మ సెంటర్, ఐ పి డి కాలనీ 15వ లైన్ ,డిఎస్‌నగర్, చాకలి గుంట ఎన్టీఆర్ వర్ధంతి సభలు జరిగాయి. పశ్చిమ నియోజకవర్గం ఇన్ ఛార్జి కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో స్తంభాల గరువు,తుపాను నగర్, నల్ల చెరువు, బృందావన్‌గార్డెన్స్, సాయిబాబ రోడ్డు, కొరిటపాడు, గుండారావుపేట తదితర ప్రాంతాల్లో ఎన్‌టిఆర్ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. జిల్లా టిడిపి కార్యాలయంలో తెలుగుయువత అధ్య క్షులు రావిపాటి సాయి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించారు. రక్తదాతలకు జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, అర్బన్ టిడిపి అధ్యక్షులు డేగల ప్రభాకర్ ధ్రువీకరణ పత్రాలను అంద జేశారు. టిడిపి పశ్చిమ నియోజకవర్గం నాయకులు మన్నవ మోహనకృష్ణ ఆధ్వర్యంలో పలు చోట్ల ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.

కుంచనపల్లి టిడిపి మండల కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి టిడిపి కార్యాలయంలో అమరా సుబ్బా రావు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ వర్ధంది ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు విచ్చేసి,ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ రాష్ట్ర అభి వృద్ధి కోసం, పేద బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేశారని అన్నారు. కార్య క్రమంలో తెలుగుదేశం తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, టిడిపి నాయ కులు కానుగోలు కోటేశ్వరరావు,బిరుదుగడ్డ రమేష్, దావులూరి శ్రీనివాసరావు, జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్య క్షులు సామల నాగేశ్వరరావు, మేకల రాజా, కోలంటి మహేశ్వరరావు, మహిళా నాయకురాలు బి. కృష్ణ వందన, దాసెట్టి అరుణ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

వడ్డేశ్వరంలోని టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం

వడ్డేశ్వరంలో..

ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామ తెలుగుదేశం కార్యాలయంలో టిడిపి శ్రేణులు ఎన్టీఆర్ వర్ధంతిని ఘనం గా నిర్వహించారు. కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు, టిడిపి గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాట్రగడ్డ మధుసూదన్ రావు మాట్లాడుతూ తెలుగ ంవారి ఆత్మగౌరవం పేరుతో తెలుగుదేశం పార్టీని స్థాపించి, పేద బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా ఎన్టీఆర్ నిలిచారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గుం పెన నాగేశ్వరరావు, వడ్డేశ్వరం అబ్రహం, కామినేని మౌనిక, ఘోర రంగారావు, షేక్ నాగూర్ వలి, కంచర్ల కోటేశ్వరరావు, వడ్డేశ్వరం పండు, కొడవటి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

పెనుమాక బొడ్రాయి సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-తాడేపల్లి

పెనుమాక బొడ్రాయి సెంటర్‌లో టిడిపి వ్యవస్థాపకులు ఎన్‌టి రామారావు కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు కొల్లి శేషు, పాలెపు రామారావు, వీరేంద్రనాథ్, కళ్లం రాజ శేఖరరెడ్డి మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న వైసిపిని సాగనంపాలని పిలుపునిచ్చారు. సంక్షేమ మొదలు పెట్టిందే టిడిపి అని తెలిపారు. కార్య క్రమంలో మాజీ సర్పంచ్ కళ్లం అనంత శివారెడ్డి, డి.కల్యాణ్, కె.సాంబశివరావు, జానీఖాన్, శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో పట్టణాధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ వర్ధంతి నిర్వహించారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాలలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగ రాష్ట్ర కార్యదర్శి జి.వెంకట రావు, జి.శ్రీనివాస్, జె.సుబ్బారావు తది తరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదకాకాని రూరల్

టిడిపి ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌కు నివాళు లరిర్పంచారు. నిర్వహించారు. పార్టీ కార్యా లయంలో ఉన్న చిత్రపటానికి,పెదకాకాని సెంటర్లో ఉన్న విగ్ర హానికి పూల మాలలు వేసి ఘన నివాళులు సమర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వ హించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ. గ్రామ పార్టీ అధ్యక్షులు రావు శివరామ కృష్ణయ్య. మండల పార్టీ అధ్యక్షులు విక్రయాల సుబ్బారావు పాల్గొన్నారు. మండలంలోని వరగానిలో చెన్నుపాటి సురేంద్ర. పోపూరి వెంక టప్పయ్య. ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు..

ప్రజాశక్తి -కారంపూడి

పట్టణం లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి జూలకంట బ్రహ్మారెడ్డి నివా ళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు పంగులూరు అంజయ్య, మండల టీడీపీ అధ్యక్షులు ఉన్నం. లక్ష్మీనారాయణ, జనసేన మండల నాయ కుడు కేసానుపల్లి. కృష్ణ, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల. సురేష్ యాదవ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నాదెండ్ల

ఎన్టీఆర్ విగ్ర హానికి టిడిపి నాయ కులు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం అన్నదాన కార్య క్రమం చేపట్టారు. కార్యక్రమంలో అమీన్ సాయి పాలెం గుర్రం నాగ పూర్ణ చంద్రరావు నాదెండ్ల నల్లమోతు హరి బాబు, సాతులూరు పార్టీ నాయకులు బండారుపల్లి సత్యనారాయణ గణపవరం గంగ శ్రీను పాల్గొన్నారు.

ప్రజాశక్తి- మాచర్ల

ఎన్‌టిఆర్ విగ్రహనికి టిడిపి పార్టీ ఇన్‌చార్జీ జూలకంటి బ్రహ్మారెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పలు ప్రాంతాలలో పండ్లు, రొట్టెలు, అన్న దాన కార్యక్రమం చేపట్టారు. కార్య క్రమంలో దేశం పార్టీ నాయకులు కుర్రి శివారెడ్డి, మేకల దాసు, గోగుల సీతా రెడ్డి, సాతులూరి కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్టీఆర్ కృషి చేశారని సత్తెనపల్లి నియోజ కవర్గ టిడిపి ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి రఘురాంనగర్ లోని టిడిపి ప్రజావేదికలో టిడిపి రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని కన్నా లక్ష్మీనారాయణ ప్రారం భించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రక్త దాతలకు సర్టిఫికెట్ అందచేశారు. సత్తెనపల్లి మండలం నందిగామ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరాన్ని కన్నా ప్రారంభించారు. సత్తెనపల్లి. పట్టణంలోని ఆధరణ వృద్ధుల ఆశ్రమంలో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో వద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

ప్రజాశక్తి - వినుకొండ

నియోజకవర్గంలో టిడిపి శ్రేణులు ఎన్టీఆర్ చిత్రపడాలకు పూలమాలలు వేసి

ఘన నివాళులర్పించారు. వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గంగినేని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ వర్ధంతి సభకు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు,మాచర్ల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ముస్తాక్ అహ్మద్, వినుకొండ నియోజ కవర్గ పరిశీలకులు మానుకొండ శివప్రసాద్, టిడిపి క్రమశిక్షణ పరిశీలకులు గుట్టుపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.. ముందుగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారం భించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా 216 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో.రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు ముస్తాక్ అహ్మద్, జాతీయ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు, వినుకొండ నియోజకవర్గ టిడిపి పరిశీలకులు మాన కొండ శివప్రసాదరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విజయపురిసౌత్

విజయపురిసౌత్‌లో టిడిపి,జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించారు.స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ మాట్లాడారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని గ్రామాల్లో ఎన్టీ రామారావుకు టిడిపి,జనసేన ఆధ్వర్యంల నివాళులర్పిచారు. ఇరుకు పాలెంలో టీడీ పీ సతైనపల్లి ఇన్చార్జ్ కన్నా లక్ష్మీ నారా యణ నివాళులర్పించారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కు టిడిపి నాయకులు,కార్యకర్తలు ఘన నివాళి అర్పించారు. తుళ్లూరు, పెదపరిమి, వెలగపూడి,మందడం, వెంకటపాలెం, నెక్కల్లు ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహించారు.

అంబేద్కర్ భారీ విగ్రహావిష్కరణకు తరలిరండి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

విజయవాడ స్వరాజ్ మైదానంలో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారీ విగ్రహాన్ని సిఎం జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించనున్న నేపథ్యంలో గురువారం గుంటూరులో వాక్‌థాన్ నిర్వహించగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని ప్రారంభించారు. ఎన్టీఆర్ స్టేడియం నుంచి లక్ష్మీపురం మీదుగా లాడ్జి సెంటరులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన ర్యాలీలో మంత్రితోపాటు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, నగర పాలక సంస్థ మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరిధరరావు, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్, నగరపాలక సంస్థ కమీషనర్ కీర్తి చేకూరి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. మంత్రి మాట్లాడుతూ విగ్రహావిష్కరణలో ప్రజలు పాల్గొనేందుకు జిల్లా యంత్రాంగం తరుపున, ప్రజా పతినిధుల ద్వారా పూర్తి స్థాయిలో రవాణా, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు చెప్పారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాదు మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా అందరు కలిసి కట్టుగా ఉండాలనే సంకేతాన్ని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇదే స్ఫూర్తిని ప్రతి గ్రామానికి, ప్రతి మనిషి మనస్సులోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎం.శేషగిరిరావు, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ ఎం.పురుషోత్తం, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల సహాయక కార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, మిర్చి యార్డు చైర్మన్ ఎన్.రాజనారాయణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బి.దేవానంద్, వైసిపి నాయకులు నూరిఫాతిమా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

విజయవాడలో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు పెద్దఎత్తున ప్రజలు తరలిరావాలని వైసిపి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.డేవిడ్‌రాజు, తాడేపల్లి పట్టణ ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎం.ప్రకాష్ కోరారు. రూ.400 కోట్లతో నిర్మించిన విగ్రహం దేశానికే తలమానికమని చెప్పారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

విజయవాడలో భారీ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. గుంటూరు రూరల్ మండలంలోని వైసిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. దేశంలో కనీవిని ఎరుగని విధంగా 20 ఎకరాల్లో రూ.400 కోట్లతో 125 అడుగుల ఎత్తున విగ్రహాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. విగ్రహంతోపాటు మూడు వేల మంది కూర్చునే మల్టీ కన్వెన్షన్ హాల్, ఓపెన్ థియేటర్, లైబ్రరీ, ధ్యానం కోసం ప్రత్యేక హాల్, గ్రీనరీ ఏర్పాటు చేసి అద్భుతమైన కళాఖండంగా రాష్ట్ర ప్రభుత్వం తీర్చిదిద్దిందన్నారు. పార్టీలకు, కులాలకు, మతాలకు, అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

ప్రజాశక్తి - తెనాలి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారీ విగ్రహాన్ని సిఎం జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించనున్న నేపథ్యంలో పట్టణంలోని సచివాలయాల్లో సామాజిక సమతా సంకల్పం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎం.జస్వంత్‌రావు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా గురువారం కౌన్సిల్ హాలులో నిర్వహించిన సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో చైర్పర్సన్ తాడిపోయిన రాధిక ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఆమె కమిషనర్‌తో కలిసి నివాళులర్పించారు.

1500 మందికి అన్నదానం

ప్రజాశక్తి-తాడేపల్లి : ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు కళ్లం రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో 1500 మందికి గురువారం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు అమరా సుబ్బారావు, కొమ్మారెడ్డి కిరణ్, కొల్లి శేషు, జంగాల సాంబశివరావు పాల్గొన్నారు.

ఎన్‌సిసి కేడెట్లకు రైఫిల్ షూటింగ్ పోటీలు

ప్రజాశక్తి - చేబ్రోలు : సెయింట్స్ మేరీస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూటషన్స్ ఫర్ ఉమెన్స్‌లో కొద్దిరోజులుగా నిర్వహిస్తున్న 10 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సిసి బాలికల 8వ సామూహిక వార్షిక శిక్షణ శిబిరం (సిఎటిసి)లో భాగంగా గురువారం రైఫిల్ షూటింగ్‌లో ఫోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా మేడికొండూరు మండలం పేరేచర్లలోని పోలీసు షార్ట్ రేంజ్‌లో నిర్వహిఒచిన పోటీల్లో క్యాంప్ కమాండెంట్ ఎస్‌విఎస్ సుదర్శన్ మాట్లాడుతూ దేశ ప్రగతిలో బాలికలు ధైర్యంగా ఉండాలని, తమవంతు పాత్రను పోషించాలని చెప్పారు. భారత సైన్యం, ఇతర దళాల్లో ప్రవేశం పొందే విధానాన్ని ఆర్‌ఎంఒ మెజర్ అమర్దీప్ కుమార్ కుమార్ వివరించారు. కార్యక్రమంలో సెయింట్స్ మేరీస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూటషన్స్ ఫర్ ఉమెన్స్ చైర్మన్ రెవరెండ్ డాక్టర్ కెవికె రావు, ప్రిన్సిపల్ సుఖేష్ కుమార్, క్యాంపస్ ఇన్‌ఛార్జి శ్రీకాంత్, ప్లేస్మెంట్ ఇన్‌ఛార్జి హిమబిందు, డిప్యూటీ క్యాంపు కమాండెంట్ లెఫ్టినెంట్‌కల్నల్ సత్యనారాయణ, సుబేదార్ మేజర్ సుబేదార్ పాణ్యం రఫీ, క్యాంపు శిక్షణ ఇన్‌ఛార్జి నాయబ్ సుబేదార్ ఖాజావలి షేక్ పాల్గొన్నారు.

నేహాకృష్ణకు జ్ఞాపిక అందచేస్తున్న కళాశాల సెక్రెటరీ, ప్రిన్సిపాల్ తదితరులు

డిజైన్ థింకింగ్‌పై ఆర్‌విఆర్‌లో వర్క్‌షాప్

ప్రజాశక్తి-గుంటూరు

నూతన ఆవిష్కరణల్లో విద్యార్థుల ఆలోచనలు విజయం సాధించే వరకు నిత్యం కషి చేయాలని ఆర్.వి.ఆర్ అండ్ జె.సి. ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కళాశాలలో గురువారం 'డిజైన్ థింకింగ్, క్రిటికల్ థింకింగ్, ఇన్నోవేషన్ డిజైన్' అనే అంశంపై రెండ్రోజుల వర్క్‌షాప్ ప్రారంభమైంది. ఈ వర్క్‌షాప్‌లో బెంగుళూరుకు చెందిన ప్రముఖ అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఐబిఎమ్‌లో కాగ్నిటివ్ డేటా సైంటిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న నేహాకృష్ణ దాసరి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల నూతన ఆవిష్కరణల రూపకల్పన, దాని ప్రాధాన్యత, అంకుర పరిశ్రమల స్థాపన అనంతరం అందులో ఎదురయ్యే సమస్యల పరిష్కార మార్గాలను చూపే ఆలోచనలను, ఆవిష్కరణల సత్ఫలితాల చేరువకు అనుసరించాల్సిన పద్ధతులను వివరించారు. ఇన్నోవేషన్ హబ్‌గా భారతదేశాన్ని నిర్మించాలనే దృఢ సంకల్పంతో విద్యార్థుల ఆలోచనలతో నిత్యం పరిశోధనలు చేస్తూ స్వదేశానికి తమ సేవలను పరిమితం చేయాలని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, కళాశాల ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెన్నీ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

వితంతువులు ఎదురొస్తే మంచిది కాదనే విషయం అపోహేనని సినీ దర్శకులు దిలీప్‌రాజ అన్నారు. పెన్నీ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మండలంలోని పెదరావూరులో పలువురు వితంతువులకు నూతన వస్త్రాలు, నిత్యావసరాలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి మినిస్ట్రీస్ డైరెక్టర్ ప్రదీప్ దొనేపూడి అధ్యక్షత వహించారు. దిలీప్ రాజా మాట్లాడుతూ వితంతువులు కూడా తల్లులేని, బిడ్డల ఆకలి తీర్చడానికి వారి రక్తాన్ని పాలుగా మార్చినవారేనని చెప్పారు. భర్తలను కోల్పోయిన వారిని సహృదయంతో ఆదరించాలేగాని శకునాల పేరుతో గాయపరచడం సంస్కారం కాదన్నారు.

నూతన వస్త్రాలు, నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న దిలీప్ రాజా

గ్రామాల్లో అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - చేబ్రోలు

గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై రెండ్రోజుల శిక్షణ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ప్రారంభమైంది. పలు అంవాలపై ఇన్‌ఛార్జి ఎంపిడిఒ, ఇఒపిఆర్‌డి జి.శ్రీనివాసరావు వివరించారు. తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వచ్చే సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించాలంటే సరైన శిక్షణ, అవగాహన అవసరమని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధులంతా పరస్పరం సమన్వయం చేసుకుంటూ గ్రామాభివృద్ధికి పాటుపడాలన్నారు. శిక్షణలో సర్పంచులు, ఎంపిటిసిలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

60 మందికి ఉచితంగా కుట్టుమిషన్లు

ప్రజాశక్తి - మంగళగిరి

ఉపాధి కోసం ఎవరిపై ఆధారపడకుండా మంగళగిరి నియోజకవర్గంలోని ప్రతి మహిళ స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశంతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'స్త్రీ శక్తి' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని తెలుగుమహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య అన్నారు. దుగ్గిరాల మండలానికి చెందిన మహిళలు నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ పొందగా వారికి మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్‌లో తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షులు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు గురువారం పంపిణీ చేశారు. 39వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 60 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు టి.జానకిదేవి, వి.ఆషాబాల, కె.శ్రీఅనిత, యు.ఝాన్సీరాణి, ఎం.వైష్ణవి పాల్గొన్నారు.

కాంట్రాక్టర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

ది గుంటూరు నగర పాలక సంస్థ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ 2024 డైరీని సంపత్ నగర్‌లోని మేయర్ క్యాంపు కార్యాలయంలో నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరాభివృద్ధిలో కాంట్రాక్టర్లు భాగస్వాములు కావాలని, టెండర్ ద్వారా పొందిన అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కొండా రమేష్, కుంచాల శివనాగేశ్వరరావు, వెంకటరావు, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

సిసి రోడ్లు, డ్రెయిన్లకు శంకుస్థాపన

13వ డివిజన్‌లోని సంగడిగుంట మంత్రివారి బజారులో రూ.32 లక్షలతో సిసి రోడ్లు, డ్రెయిన్లకు మేయర్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైసిపి తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త నూరి ఫాతిమా, కార్పొరేటర్లు సంకూరి శ్రీనివాసరావు, గేదెల నాగరంగమణి రమేష్, సాదు ఉమామహేశ్వరి రాజేష్, అధికారులు పాల్గొన్నారు.

హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న ఎఎస్‌పి ఆర్.రాఘవేంద్ర

వినుకొండలో శ్రీదత్త హాస్పిటల్ వైద్యసేవలు

ఆస్పత్రిని ప్రారంభించిన ఎఎస్‌పి ఆర్.రాఘవేంద్ర, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వినుకొండ

గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని అందుబాటులోకి తెస్తున్న శ్రీదత్త హాస్పిటల్స్ వైద్య సేవలు అభినందనీయమని పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ ఆర్.రాఘవేంద్ర అన్నారు. పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డులో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీదత్త హాస్పిటల్‌ను ఎఎస్‌పితోపాటు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఎఎస్‌పి రాఘవేంద్ర మాట్లాడుతూ గుండె సంబంధిత వైద్య సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకురా వాలనే లక్ష్యంతో శ్రీదత్త హాస్పిటల్స్ ప్రారంభి ంచడం సంతోషకరమన్నారు. అవకాశాన్ని వినుకొండ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీనియర్ గుండె వైద్య నిపుణులు, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ మాట్లాడుతూ శ్రీ దత్త హాస్పిటల్స్ నాలుగవ శాఖను వినుకొండలో ప్రారంభించామని, తమ వైద్యశాలలో గుండె వైద్య సేవలు, అత్యవసర వైద్య సేవలు అందిస్తామని తెలిపారు.వినుకొండ ప్రాంతంతో పాటు ప్రకాశం జిల్లా గిద్దలూరు, మార్కాపురం, దోర్నాల, దర్శి, కురిచేడు, పుల్లలచెరువు, త్రిపురాంతకం, యర్రగొండపాలెం తదితర ప్రాంతాల్లోని పేదలకు అందుబాటులో ఉండేందుకే ఆస్పత్రిని వినుకొండలో ఏర్పాటు చేశామని వివరించారు. గుండె సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో సుదూర గ్రామాల నుండి రోగులను తీసుకొస్తూ అందుబాటులో వైద్యం లేక అనేకమంది మార్గమధ్యలో చనిపోతున్న సందర్భాలను దృష్టిలో పెట్టుకుని, ఈ ప్రాంత ప్రజలందరికీ అత్యవసర సేవలు అందుబాటులో తెచ్చేందుకు తమ వైద్యశాలను ఏర్పాటు చేశామని అన్నారు. గుండె శస్త్ర చికిత్సలతో పాటు కిడ్నీ, మెదడు సంబంధిత వ్యాధులకూ చికిత్సలు అందిస్తామని తెలిపారు. అన్ని విభాగాలకు సంబంధించిన వైద్య నిపుణులు తమ వైద్యశాలలో అందుబాటులో ఉన్నారన్నారు. ఫిబ్రవరి 28వ తేదీ వరకు గుండె సంబంధించి ఈసీజీ స్కానింగ్లు తదితర వైద్య సేవలు రోగులకు ఉచితంగా అందిస్తామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. జర్నలిస్టు ఇన్సూరెన్స్ కార్డులకు ఉచితంగా తమ వైద్యశాలలో సేవలు అందిస్తా మని, ఇన్సూరెన్స్ కార్డు లేని జర్నలిస్టులకు రాయితీపై వైద్య సేవలు అందిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో నరసరావుపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్, డాక్టర్ గార్లపాటి జ్ఞానేశ్వరి, వైద్యులు పాల్గొన్నారు.

నరసరావుపేటలో లబ్ధిదార్లకు మెగా చెక్కును అందిస్తున్న పల్నాడు కలెక్టర్

గుంటూరు కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న కలెక్టర్, తదితరులు

ఇళ్ల లబ్ధిదారుల రుణాలకు వడ్డీ జమ

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

పేదలందరికీ ఇళ్ల పథకం ద్వారా మంజూరు చేసిన ఇంటి స్థలాల్లో ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఇళ్ళను వేగవంతంగా నిర్మించుకొని, సొంత ఇంటికలను సాకారం చేసుకోవాలని గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్లు ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎల్.శివశంకర్ సూచించా రు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు లబ్ధిదారు లకు వడ్డీ రీయింబర్స్‌మెంట్‌ను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని గురువారం తాడేపల్లిలోని సిఎం క్యాంప్ కార్యాలయం నుండి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించారు. కార్యక్రమంలో గుంటూరు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, గుంటూరు మేయర్ కావటి మనోహర నాయుడు, ఎమ్మెల్యే మద్దాలి గిరిధరరావు, రాష్ట్ర కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, గృహ నిర్మాణ శాఖ ఈఈ శంకరరావు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో ఎస్ఆర్ శంకరన్ వీడియోకాన్ఫరెన్స్ హాలు నుండి కలెక్టర్ ఎల్.శివశకర్, జిల్లా గృహ నిర్మాణ శాఖాధికారి వేణుగోపాల్, లబ్ధిదార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ ఇళ్ల పథకంలో ఇళ్ళు మంజూరైన వారికి పీఎంఏవై ద్వారా రూ.1.80 లక్షలు అందించటంతోపాటు, స్వయం సహాయక సంఘాల ద్వారా రూ.35 వేలు రుణం పావలా వడ్డీకే అందించటం జరిగిందన్నారు. ఆయా రుణాలకు సంబంధించిన వడ్డీని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తూ లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. గుంటూరు జిల్లాలో స్వయం సహాయక సంఘాల్లోని 52,264 మందికి రూ184.13 కోట్లు రుణం మంజూరు చేయగా వాటిపై ఇప్పటి వరకు కట్టాల్సిన వడ్డీ రూ.1.70 కోట్లను 11,088 మంది లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా జమ చేసినట్లు తెలిపారు. పల్నాడు జిల్లాలో 219 గృహాల నిర్మాణం మొదలు కాలేదని, బేస్మెంట్ లెవల్ క్రింద 12811 గృహాలు, బేస్మెంట్ లెవల్ వరకు 12005 గృహాలు, రూఫ్ లెవల్ వరకు 1818 గృహాలు, స్లాబ్ పూర్తి అయినవి 2494 గృహాలు ఉన్నాయని వివరించారు. మొత్తం 39507 గృహాలకుగాను అన్ని పనులు పూర్తయినవి 10160గా చెప్పారు. వీటిల్లో బ్యాంక్ రుణాలు తీసుకొన్న వారు 13364 మంది కాగా వారికి వడ్డీ రీయింబర్స్‌మెంట్ కింద రూ.1.60 కోట్ల లబ్ధి చేకూరిందని తెలిపారు.

అంగన్‌వాడీలకు మద్దతుగా 20న రాస్తారోకోలు

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలకు మద్దతుగా 20వ తేదీ జిల్లా, మండల కేంద్రాలలో రాస్తారోకోలు నిర్వహిస్తామని కార్మిక, ప్రజా సంఘాల నాయకులు ప్రకటించారు. గురువారం స్థానిక కొత్తపేట, మల్లయ్యలింగం భవన్‌లో వివిధ కార్మిక, ప్రజా సంఘాల నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 38 రోజులుగా సమ్మె చేస్తున్న నేపథ్యంలో అంగన్‌వాడీతో ప్రభుత్వంతో 6 దఫాలుగా చర్చలు జరిపి, వేతనం విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వని నేపథ్యంలో విజయవాడలో అంగన్వాడీ రాష్ట్ర నాయకులు ఈనెల 17వ తేదీ నుండి నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారని తెలిపారు. వారికి మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకోలకు రాష్ట్ర కమిటీలు పిలుపునిచ్చాయని చెప్పారు. సమావేశంలో ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ, ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.అరుణ్ కుమార్, ఎం.హనుమంతరావు, ఐఎఫ్‌టియు కార్యదర్శి కృష్ణ, ఎఐటియుసి నగర కార్యదర్శి అంజిబాబు, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నేతాజి

మార్తా గ్రూప్ విద్యా సంస్థల్లో ఘనంగా ఫేర్‌వెల్, ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి - తెనాలి రూరల్

స్థానిక సుల్తానాబాద్ సుందరయ్య నగర్లో మార్తా గ్రూప్ ఆఫ్ నర్సింగ్ విద్యాసంస్థల్లో ఫ్రెషర్స్ డే, ఫేర్‌వెల్ వేడుకలను గురు వారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో విశాఖ జిల్లా అరకు విద్యార్థినుల థింసా నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మార్తా గ్రూప్ నర్సింగ్ విద్యా సంస్థలో విద్యనభ్యసించిన పలువురు తమ అనుభవాలను పంచుకున్నారు. నర్సింగ్ విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడానికి కారణమైన విద్యాసంస్థల చైర్మన్ యనమల ఈశ్వరరావు, చందన ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు యనమల గీతను కొనియాడారు. పేద విద్యార్థులపై వారు చూపించిన ప్రేమ, వాత్సల్యత వెలకట్టలేనిదని మల్లేపాడు పూర్వ విద్యార్థిని 23వ వార్డు హెల్త్ సెక్రటరీ కె.రాజ్యం చెప్పారు. అధ్యాపకులుగా తమ బాధ్య తలను కళాశాలలో వదిలేయకుండా నర్సు లుగా పరిణితి పొందినంతవరకు అనేక ఆసుపత్రులు ద్వారా శిక్షణ పొందే అవకాశం కల్పించారని తెనాలి జిల్లా జనరల్ ఆసుపత్రి హెల్త్ అసిస్టెంట్ కె.సౌమ్యశ్రీ అన్నారు. ఉద్యోగకల్పనలో పేద విద్యార్థులను ఈశ్వర్ దంపతులు ఆర్థికంగా ఆదుకున్న తీరు ప్రశంసనీయమని పూర్వ విద్యార్థి బాపట్ల మండలం వెదుళ్లపల్లి హెల్త్ సెక్రటరీ జి.శేషు కుమారి అన్నారు. తల్లితండ్రుల సంరక్షణలో తమ బిడ్డలు ఎలా ఎదుగుతారో మార్త విద్యాసంస్థల విద్యార్థులు కూడా వారిని అదేభావంతో చూస్తారని తెనాలి 14వ వార్డు సచివాలయం ఎఎన్ఎంకె ఝాన్సిరాణి అన్నారు. కాలమాన పరిస్థితులకు అనుగుణంగా, నర్సింగ్ విద్యా విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా బోధనలను మలచుకుని విద్యనందిస్తున్న విధానాన్ని పూర్వ విద్యార్థిని తెనాలి 32వ వార్డు సచివాలయం ఎఎన్ఎం పి.సునీత అభినందించారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు దశాబ్దాల కాలం నుంచి బాసటగా ఈశ్వర్ దంపతులు నిలిచారని వక్తలుగా హాజరైన డిజిటల్ క్రియేటర్ దాసరి ప్రభాకరరావు, వై.సందీప్ చంద్ర కొనియాడారు. భవిష్యత్తులో పేద విద్యార్థులకు బాసటగా నిలవాలని, వారి భవిష్యత్తు తీర్చిదిద్దే విషయంలో చొరవ తీసుకోవాలని జీవన జ్యోతిర, బీఎస్సీ నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ కాకి సుమన్ కోరారు. విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు పొందే దిశగా కృషి చేయాలనీ, లక్ష్యాలను నిర్దేశించుకుంటూ వాటికి అనుగుణంగా కష్టపడాలని మార్త గ్రూప్ విద్యా సంస్థల చైర్మన్ యనమల ఈశ్వరరావు సూచించారు. ప్రకాశం, ఎంపిహెచ్‌డబ్ల్యూ శిక్షణ సంస్థ, ఎస్ఆర్బి స్కూల్ ఆఫ్ నర్సింగ్ (జిఎన్ఎం) మార్త కాలేజ్ ఆఫ్ బీఎస్సీ నర్సింగ్ కళాశాలల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రంలో దాదాపు 600కు పైగా విద్యార్థుల ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. తొలుత పూర్వ విద్యార్థులు కె.సౌమ్యశ్రీ, కె.రాజ్యం, జె.శేషు కుమారి, కె.ఝాన్సి రాణి, పి.సునీతను యనమల ఈశ్వరరావు, చందన ఎడ్యుకేషనల్ అధ్యక్షులు యనమల గీత సన్మానించారు. కళాశాల స్టాఫ్ తరపున అకౌంటెంట్ దేవర్ధనరావు అభినందన జ్ఞాపికతో పాటు, చిత్రపటాన్ని ఈశ్వర్ దంపతులకు అందజేశారు. కార్యక్రమంలో విద్యా సంస్థల మేనేజర్ పి.గిద్యోను, అడ్మినిస్ట్రేటర్ సిహెచ్ కమలాకర్, పిఆర్ఓ సిహెచ్ హనుమంతరావు, ఎస్.రాజేష్, అకౌంట్స్ మేనేజర్ డి.చంద్రకాంత్, టిబి సూపర్వైజర్ రవికుమార్, అధ్యాపకులు పెరిసిస్ గోల్డ్, నవ్య, పి.నళిని, పి.సౌజన్య, పి.ఆదిలక్ష్మి, డి.లలిత పాల్గొన్నారు.

కళాశాల యాజమాన్యంతో చైర్మన్ దంపతులు, అరకు విద్యార్థినుల థింసా నృత్య ప్రదర్శన

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. గురువారం ఏటుకూరు రోడ్డులోని బందావన్ అపార్ట్మెంట్ నుండి నిర్మాణం జరుగుతున్న డ్రెయిన్ పనులు, బి.ఆర్.స్టేడియం వద్ద జరుగుతున్న అభివద్ధి పనులను పరిశీలించారు. బృందావన్ అపార్ట్మెంట్ వద్ద నుండి అవుట్‌ఫాల్ డ్రైన్ సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉండడం వలన పట్నంబజార్ నుండి కబాడీగూడెం వరకు 820 మీటర్ల సిసి స్రాం వాటర్ డ్రెయిన్‌ను రూ.3.53తో నిర్మిస్తున్నట్లు చెప్పారు. బి.ఆర్.స్టేడియంలో చేపట్టిన అభివృద్ధి పనులను గడువు పెట్టుకొని చేయాలని చెప్పారు. పర్యటనలో ఎస్.ఈ.(ఎఫ్ఏసి) సుందర్రామిరెడ్డి, ఈఈ కోటేశ్వరరావు, డిఈఈ శ్రీధర్, డి.ఎస్.డి.ఓ. వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు మీరావలి, ఆబీద్‌బాష, వేముల జ్యోతి పద్మజ, ఏ.ఈ. సునీల్ కుమార్, వైసిపి నాయకులు షేక్ నూరి ఫాతిమా పాల్గొన్నారు.